జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
మార్కెటింగ్ మేనేజర్ కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు:
6300015804, 8886911944

సంపుటి 4 సంచిక 184 | హైదరాబాద్, ఏప్రిల్ 23 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



## ఒకే దేశంలో వ్యాక్సిన్‌కు రెండు ధరలా?

హైదరాబాద్,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా వ్యాక్సిన్ల ధరల వ్యత్యాసంపై తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రానికి రూ.150కి, రాష్ట్రాలకు రూ.400 టీకా సరఫరా చేస్తామని ఓ వ్యాక్సిన్ కంపెనీ ప్రకటించడంపై ఈ మేరకు ఆయన గురువారం ట్విట్టర్ ద్వారా స్పందించారు. ఒకే దేశం - ఒకే పన్ను కోసం జీఎస్‌టీని అంగీకరించామని, కానీ, ఇప్పుడు ఒకే దేశంలో ఒకే వ్యాక్సిన్‌కు రెండు ధరలు చూస్తున్నామని విమర్శించారు. టీకాల కొనుగోళ్లలో రాష్ట్రాలపై పడే అదనపు భారాన్ని పీఎం కేర్ నుంచి భరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ప్రపంచ ధరిత్రీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

హైదరాబాద్,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అంటే..'మనం జన్మించిన భూమి స్వర్గం కంటే గొప్పది' అని రామాయణంలో వాల్మీకి మహర్షి చెప్పిన సూక్తిని మనం నివసిస్తున్న ప్రాంతం పట్ల అభిమానాన్ని పెంచుకొని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మనందరం ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరమున్నదన్నారు. మనం పుట్టిన ఊరు పట్టణం ఏదైనా, మనం నివసిస్తున్న ప్రాంతాన్ని కాలుష్యరహితంగా, పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ప్రతి తెలంగాణ పౌరుడూ ప్రతినబూనాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

ధరిత్రీ రక్షణ చర్యల్లో భాగంగా తెలంగాణకు హరితహారం

ధరిత్రీ రక్షణ చర్యల్లో భాగంగా తెలంగాణను పచ్చగా మార్చేందుకు, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న "తెలంగాణకు హరితహారం'' కార్యక్రమం విజయవంతంగా నడుస్తున్నదని సీఎం తెలిపారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో భాగంగా పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. తాగునీరు, సాగునీరు లేక కరువు కాటకాలతో అల్లాడిన తెలంగాణ నేలలో నేడు అడుగడుగునా జీవ జలం ప్రవహిస్తున్నదన్నారు. ప్రాజెక్టులు కట్టి, కాల్వలతో నదీ జలాలలను సుదూర ప్రాంతాలకు తెలంగాణ వ్యాప్తంగా పల్లె పల్లెకూ తరలించడం ద్వారా చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగాయన్నారు. తద్వారా పంటలకు, మనుషులకే కాకుండా పశు పక్షాదులకు మేలుజరిగి తెలంగాణ నేలమీద ప్రకృతి సమసతుల్యత సాధించగలిగామని తెలిపారు. నేడు తెలంగాణ అంతటా జల లభ్యత పెరగడంతో పచ్చదనం పరిఢవిల్లుతూ వాతావరణం చల్లబడడం వంటి గుణాత్మక మార్పులకు చోటుచేసుకుంటున్నాయన్నారు. పక్షులు తిరిగి చెరువులను కుంటలను ఆశ్రయిస్తూ చెట్లమీద వాలుతూ కిలకిలారావాలతో తిరిగి ప్రాణం పోసుకుంటున్నాయని తద్వారా జీవవరణాన్ని తిరిగి తెలంగాణలో సాధించగలిగామన్నారు. తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన నాటినుంచి ప్రభుత్వం చేపడుతున్న అనేక



చర్యలు ఈ భూగోళంలో భాగమైన తెలంగాణ ప్రాంతాన్ని సుభిక్షంగా మార్చేందుకు దోహదపడ్డాయని సిఎం వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రకృతి పర్యావరణం పట్ల నిర్లిప్తంగా వుండిపోయిన తెలంగాణ ప్రజలకు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల మూలంగా పరిశుభ్రత పచ్చదనం నీటివినియోగం తోపాటు ప్రకృతి వనరుల పరిరక్షణపై తద్వారా ధరిత్రి రక్షణపై అవగాహన పెరగడం శుభ సూచకమని సిఎం అన్నారు.

(మిగతా 2లో...)

# రెమిడెసివర్ విషయంలో కేంద్రం వివక్ష:ఈటల



హైదరాబాద్,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా టీకాల పంపిణీతో పాటు రెమిడెసివర్, ఆక్సిజన్ సరఫరా విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో రెమిడెసివర్, ఆక్సిజన్, బెడ్ల కొరత లేదని స్పష్టం చేశారు. తాత్కాలిక సచివాలయం బీఆర్కే భవన్‌లో మీడియాతో ఈటల రాజేందర్ మాట్లాడారు. రెమిడెసివర్ పంపిణీ విషయంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పది రోజుల్లో గుజరాత్‌కు ఒక లక్షా 63 వేలు, మహారాష్ట్రకు 2 లక్షల డోసులు, మధ్యప్రదేశ్‌కు 92 వేలు, ఢిల్లీకి 63 వేల డోసుల రెమిడెసివర్ ఇంజక్షన్లు పంపిణీ చేస్తే, తెలంగాణకు 25 వేల డోసులు మాత్రమే ఇచ్చిందన్నారు. కరోనా కేసులు అధికమవుతున్న నేపథ్యంలో రెమిడెసివర్ ఇంజక్షన్ల కొరత రాకుండా చూడాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు 2 లక్షల వయల్స్‌కి ఆర్డర్ పెట్టడం జరిగింది.దేశంలో అత్యధిక కేసులు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయి. ఏపీ, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి రోగులు వచ్చే అవకాశం ఉన్నందున.. రెమిడెసివర్ ఇంజక్షన్లను పెంచాలన్నారు. రోగులెవరికీ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, 4 లక్షల రెమిడెసివర్ ఇంజక్షన్లకు ఆర్డర్ ఇచ్చామన్నారు. 4 లక్షల డోసులు వస్తాయని ఆశిస్తే కేంద్రం పిడుగుపాటు వార్త అందించింది. వాక్సిన్‌ను తమ పరిధిలోకి తీసుకున్నట్టే రెమిడెసివర్ ఇంజక్షన్ల పంపిణీ కూడా తమ పరిధిలోనే ఉంటుందని కేంద్రం తెలిపింది. తెలంగాణకు 21వ తేదీ నుంచి ఏప్రిల్ 30 వరకు 21,551 వయల్స్‌ను మాత్రమే కేటాయించారు. దీనిపై తక్షణమే కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్‌తో మాట్లాడాను. దీనిపై కేంద్రానికి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నాం అని తెలిపారు. రాజకీయాలను పక్కన పెట్టి.. ఈ కష్టకాలంలో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న రెమిడెసివర్ ఇంజక్షన్లను ప్రజల అవసరాలను తీర్చేందుకు సంపూర్ణంగా కేటాయించాలని కేంద్రానికి లేఖ రాస్తామని తెలిపారు.

# అసలు ఓ ప్లాన్ ఉందా..?

## ఆక్సిజన్, వ్యాక్సినేషన్‌పై కేంద్రాన్ని నిలదీసిన సుప్రీం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా కేసులు రికార్డు స్థాయిలో పెరిగిపోతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు రంగంలోకి దిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల్లో జరుగుతున్న విచారణలను సుమోటోగా స్వీకరించింది. అసలు ఆక్సిజన్, ఇతర కొవిడ్ సంబంధిత ఔషధాలు, వ్యాక్సినేషన్ ప్రక్రియపై జాతీయ ప్రణాళిక ఉందా అంటూ కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం నేషనల్ ఎమర్జెన్సీలాంటి పరిస్థితులు ఉన్నాయని సుప్రీం వ్యాఖ్యానించడం గమనార్హం. కొవిడ్ సంసిద్ధతోపాటు వ్యాక్సినేషన్ ప్రక్రియపై ప్రభుత్వ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించింది. గురువారం చీఫ్



జస్టిస్ ఆఫ్ ఇండియా ఎస్ఏ బోబ్డే నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. ఢిల్లీ, బాంబే, సిక్కిం, కలకత్తా, అలహాబాద్ హైకోర్టులు ప్రస్తుతం కొవిడ్ సంసిద్ధతకు సంబంధించిన అంశాలపై విచారణ జరుపుతున్నాయి. ఇవి ప్రజలను మరింత అయోమయానికి గురి చేస్తున్నాయని ఈ సందర్భంగా సీజేఐ వ్యాఖ్యానించారు. ప్రస్తుతానికి ఆయా కోర్టులు విచారణలు కొనసాగించుకోవచ్చని చెప్పిన అత్యున్నత న్యాయస్థానం.. కొన్ని అంశాలను మాత్రం తమ పరిధిలోకి తీసుకుంటామని చెప్పింది. ఈ మొత్తం అంశంపై తమకు ఓ జాతీయ ప్రణాళిక కావాలి అని సీజేఐ బోబ్డే తేల్చి చెప్పారు.

(మిగతా 2లో...)




### గాంధీ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పోలీసుల ఆంక్షలు

హైదరాబాద్: గాంధీ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పోలీసుల ఆంక్షలు విధించారు. కోవిడ్ నేపథ్యంలో గాంధీ ఆస్పత్రికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గాన్ని మూసివేశారు. దీంతో సికింద్రాబాద్ నుంచి ముషీరాబాద్ వైపుకు వెళ్లే వాహనదారుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస జాగ్రత్తలు లేకుండా, రోడ్డు డైవర్షన్ చేయకుండానే రోడ్డుపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో గాంధీ ఆసుపత్రి మార్గంలో భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది.

# తెలంగాణలో యథావిధిగా మున్సిపల్ ఎన్నికలు

హైదరాబాద్,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా ఉధృతి దృష్ట్యా రెండు కార్పొరేషన్లు, ఐదు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతాయా? లేదా? అన్న అంశంపై ఏర్పడిన గందరగోళానికి తెరపడింది. షెడ్యూల్ ప్రకారమే మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి స్పష్టం చేశారు. కొవిడ్ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, అన్ని రకాల ముందు జాగ్రత్తలు తీసుకుంటామని ప్రభుత్వం ఎస్ఈసీకి స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అధికారులతో ఎస్ఈసీ చర్చించి.. ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా ఎస్ఈసీ పార్థసారథి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ




కొనసాగించాలని.. రాష్ట్ర ప్రభుత్వం కోరిందని తెలిపారు. అధికారులతో చర్చించి ఎన్నికల ప్రక్రియ కొనసాగింపునకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కొవిడ్ నిబంధనలు విధిగా పాటించాలని పేర్కొన్నారు. రాత్రి 7 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు బహిరంగ సభలు, ర్యాలీలపై నిషేధం విధించినట్లు స్పష్టం చేశారు. పోలింగ్‌కు 72 గంటల ముందే ప్రచారం ఆపాలని ఆదేశించారు. దీంతో 27వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగియనుంది. వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు జడ్చర్ల, కొత్తూరు, అచ్చంపేట, నకిరేకల్, సిద్దిపేట మున్సిపాలిటీలకు 30వ తేదీన పోలింగ్ జరగనుంది. మే 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# 18 ఏళ్లు పైబడినవారికి.. 28 నుంచి రిజిస్ట్రేషన్

హైదరాబాద్,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:దేశవ్యాప్తంగా కొనసాగుతోన్న కరోనా టీకా కార్యక్రమం పరిధిలోకి కేంద్రం 18ఏళ్లు పైబడిన వారిని కూడా తీసుకువచ్చింది. మే ఒకటి నుంచి వారికి టీకాలు పంపిణీ చేయనుంది. దానిలో భాగంగా వారంతా ఏప్రిల్ 28 నుంచి కొవిన్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని కేంద్రం సూచించింది. అంటే టీకా పంపిణీ ప్రారంభానికి 48 గంటల ముందు నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది.దేశవ్యాప్తంగా కరోనా ఉగ్రరూపం దాల్చి..రికార్డు స్థాయిలో కొత్త కేసుల నమోదుకు కారణం అవుతోంది. తాజాగా 3,14,835 మందికి పాజిటివ్‌గా తేలింది. ఈ లెక్కతో రోజూవారీ కేసుల్లో భారత్ అమెరికాను దాటి కలవరపెట్టిస్తోంది. దాంతో 18ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ టీకాలు అందించేందుకు కేంద్రం ఇటీవల నిర్ణయించింది. అలాగే ప్రస్తుతం నడుస్తోన్న టీకా దశలు కొనసాగుతాయని తెలిపింది. అంతేకాకుండా ప్రస్తుతం వాడుతోన్న కొవిషీల్డ్, కొవాగ్జిన్‌తో పాటు రష్యాకు చెందిన స్పుత్నిక్ వి కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.

కొవిన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ఇలా..

మొదట కొవిన్ పోర్టల్‌లో లాగిన్ చేసి, మొబైల్ నంబర్ నమోదుచేయాలి.

ఆ వెంటనే ఫోన్‌కు ఓటీపీ వస్తుంది.

టీపీని ఎంటర్ చేసి, వెరిఫై బటన్‌ను క్లిక్ చేయాలి. అంతా ఓకే అయితే 'రిజిస్ట్రేషన్ ఆఫ్ వ్యాక్సినేషన్' పేజ్ ఓపెన్ అవుతోంది.

దాంట్లో ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు, పేరు, పుట్టిన తేదీ వంటి వివరాలు నమోదు చేసి, రిజిస్టర్ అనే బటన్‌పై క్లిక్ చేయాలి. (మిగతా 2లో...)

Jaibheem
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
www.ambedkarrajaneethi.com
ఆధ్వర్యంలో,
బుద్ధ జయంతి రోజున
"జీవిత సాఫల్య పురస్కారాలు"
ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.
ఈ అవార్డును 65 సంవత్సరాల పైబడి, ప్రజలతో మమేకమై బహుజన సమస్యల మీద పోరాడిన అభ్యుదయవాదులు, కాపు, బలిజ ,బీసీలు, ఎస్సీలు ఎస్టీలు ,ముస్లిమ్స్,క్రిస్టియన్స్ Bhuddhists వర్గాలకు సంబంధించిన వ్యక్తులకు ఇవ్వటానికి నిర్ణయించి,ఈ దిగువ తెలిపిన వారిని కమిటీగా నియమించడం జరిగింది.
నిశాంత్ బహుజన
CWC,& Cine Director
73963229862
నేరెళ్ల కోటేశ్వరరావు బహుజన
CWC & Director
SnehaTV and AmbedkarTV
94400538583
ఆరేపల్లి రాజేంద్ర బహుజన
CWC, and Director Co-ordination
AmbedkarTV
9440918371
మీకు తెలిసిన ఆయా వర్గాల్లోని అర్హులైన వారి వివరాలు కమిటీకి 7-5-21 తారీకు లోపు పంపించవలసినదిగా కోరుచున్నాను
కటికల శివ భాగ్య రావు బహుజన
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
జై పూలే జై భీమ్ జై భారత్

# కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికలు వాయిదా వేయండి

**– మాజీ చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా పాలన : కరోనా సెకండ్ వేవ్ రోజురోజుకీ మరింత వేగంగా వ్యాప్తి చెందుతున్న పరిస్థితుల్లో ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహించ తలపెట్టిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను వెంటనే వాయిదా వేయాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను కోరారు. ఈ మేరకు ఆయన ఒక లేఖ కమిషనర్ కు పంపారు. మొన్నటి నాగార్జునసాగర్ ఎన్నికలు ఎంతటి తీవ్రమైన ప్రభావాన్ని చూపాయో ఇప్పుడు అర్థమవుతుందనీ, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలను వాయిదా వేయాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. ఖమ్మం, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు సిద్దిపేట జడ్చర్ల కొత్తూరు అచ్చంపేట నగరికల్ మున్సిపాలిటీలలో లో ఎన్నికల ప్రచారం, రోడ్ షో లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి అని, కొన్ని చోట్ల ప్రజలు తమ ఇండ్లకు ప్రచారానికి రావొద్దు అని అంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికలు ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేసే విధంగా తయారవుతున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎన్నికలను వాయిదా వేయాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి లేఖలో కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

## సిరిపూర్ గ్రామంలో కోవిడ్ వ్యాక్సిన్ క్యాంపు



మల్లాపూర్, ఏప్రిల్ 22 ప్రజాపాలన ప్రతినిధి :మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో గురువారం సర్పంచ్ భుక్య గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ టీకా వేసే వైద్యులచే కోవిడ్ వ్యాక్సినేషన్ క్యాంపును గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించారు. 45 సంవత్సరాలు పైబడిన వయస్సు వారు స్వచ్ఛందంగా సెంటర్ కి వచ్చి వ్యాక్సిన్ తీసుకున్నారు. సెంటర్ ను మెట్ పల్లి రెవెన్యూ డివిజన్ అధికారి వినోద్ కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపిడివో రాజ శ్రీనివాస్, మండల వైద్య అధికారి రాకేష్, ఎంపిటిసి ఏనుగు రాంరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, కార్యదర్శి, వార్డు సభ్యులు, ఎఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

## ప్రయివేట్ టీచర్లకు బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజాయ్ కుమార్



జగిత్యాల, ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోనిప్రైవేట్ టీచర్లకు ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన రేషన్ బియ్యాన్ని స్థానిక ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ పంపిణీ చేశారు. ప్రయివేట్ టీచర్ల బాధలను దృష్టిలో పెట్టుకొని జీవనోపాధి లేక కుటుంబ భారం తీవ్రం కావడంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం 25 కిలోల బియ్యం 2 వేల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పిల్లలు చదువుల కోసం కుటుంబ పోషణకు కొంత ఉపశమనం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## మాస్కులు శానిటైజర్లను పంపిణీ చేసిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్22 (ప్రజాపాలన ప్రతినిధి) : కరోన రెండో దశ విజృంభిస్తున్న తరుణంలో కరోనా వ్యాప్తి నివారణ లక్ష్యంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి డివిజన్లోని ప్రతి ఇంటికి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. డివిజన్ లోని ప్రతి గల్లీలలో శానిటైజర్ను పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సమస్యలను కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజ్ సమస్యలపై కాలనీవాసులు తెలపగా కార్పొరేటర్ స్పందిస్తూ ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి కమలాకర్ రెడ్డి ,సతీష్ కుమార్, పబ్బు సత్యనారాయణ , శ్రీనివాస్ రెడ్డి, మాణిక్య ప్రభువు తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ మిస్సింగ్

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : చందానగర్ పి. ఎస్ పరిధిలో రెడ్డి కాలనీకి చెందిన ఇస్మోదిన్ గారి పెద్ద చెల్లెలు ఆరిఫా బేగం వయసు 28 సంవత్సరాలు నివాసము రెడ్డి కాలనీ ప్లాట్ నెంబరు 66 లో నివాసం ఉంటున్నారు, అయితే ఈమెకు గత కొన్ని సంవత్సరాల నుండి మతిస్థిమితం సరిగా లేనందున హాస్పిటల్ లో చికిత్స చేయిస్తున్నారు, మతిస్థిమితం తగ్గకపోవడంతో ఆయుర్వేదిక్ మందులు నాటు వైద్యం గురించి చందానగర్ వెంకటేశ్వర కాలనీలో తేదీ 2-4- 2021 నాడు ఉదయం ఎనిమిది గంటలకు బయలుదేరి అక్కడ చూపించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా ఓల్డ్ ముంబై రోడ్డు ఏరియాలో లో తన తల్లికి తెలిసిన బంధువులు కనిపించడంతో వారితో మాట్లాడుతుండగా ఈమె కూతురు ముందుకు నడుచుకుంటూ వెళ్ళింది, కొద్దిసేపటి తర్వాత తల్లి తన కూతురు గురించి చూడగా కూతురు కనిపించలేదు, చుట్టుపక్కల అంతయు వెతికి ఇట్టి విషయాన్ని తన కొడుకు తెలియపరచగా అతను కూడా తెలిసిన బంధువులు అందరికీ ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నాడు ఎక్కడా ఆచూకీ తెలియలేదు, ఎత్తు 5.5, రంగు చామన చాయ, దుస్తులు నల్లని బురఖా మతిస్థిమితం సరిగా లేనందున చందనగర్ పీఎస్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు, ఈమె గురించి ఎక్కడైనా ఎవరికైనా ఆచూకి తెలిస్తే చంద నగర్ పి.ఎస్ వారికి గాని ఈ క్రింది ఫోన్ నెంబర్ కు 040 27853911,100,040 27853408,7901113092 %ఆ% 9989639494, లకు తెలియ పరచగలరు.

## పటోళ్ల ఇంద్రా రెడ్డి 21 వ వర్ధంతి వేడుకలు





బాలపూర్, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పటోళ్ల ఇంద్రారెడ్డి అని కార్పొరేషన్ మేయర్ అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో మాజీ మంత్రి పటోళ్ల ఇంద్రా రెడ్డి గారి 21 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఇంద్రా రెడ్డి చిత్రపటానికి పూలవమాల వేసి నివాళులర్పించారు. టిఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి ఇంద్ర అన్న హమారా హై నినాదాలతో హోరెత్తించారు. మేయర్, స్థానిక టిఆర్ఎస్ కార్పొరేటర్లు పేదలకు అరటిపండ్లు పంచి పెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...... ఇంద్ర అన్న అడుగుజాడల్లో నడుస్తున్న మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలు దయ్యాల గెలిచిన నేతలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, సుర్ణగంటి అర్జున్, ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రఘునందన చారి, ఖలీల్ పాషా, నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, భీమిడి జంగా రెడ్డి, ముత్యాల కృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరివాడు ముఖ్యమంత్రి కేసీఆర్



మేడిపల్లి, ఏప్రిల్22 (ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆపదలో ఉండే ప్రతి ఒక్కరిని ఆదుకునే గొప్ప మహనీయుడని అందుకే ఆయన అందరివాడు అయ్యారని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కొనియాడారు. కరోనా నేపథ్యంలో తెలంగాణలోని విద్యా సంస్థలను తాత్కాలికంగా మూసి వేయడంతో సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కారణంగా, గుర్తింపు పొందిన ప్రవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి నెలకు రూ. 2వేలు ఆపత్కాల ఆర్థిక సాయంతో పాటు కుటుంబానికి 25 కేజీల సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందికి 25 కేజీల బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా చిల్కనగర్ డివిజన్ పరిధిలోని న్యూ రాంనగర్ కాలనీలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ సరస్వతి, రేషన్ ఇన్స్పెక్టర్ సుధా,చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు కొండల్రెడ్డి,వెంకటేష్, రాజ్ కుమార్, పిటల్ నరేష్,పరమేష్, మహేందర్,పండ్ల కిషన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ నందు జీవనోఫాది



పరిగి 22ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం, దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామ పంచాయితీ నందు జీవనోఫాది కొరకై ఎంపికైన సంఘం సభ్యులతో వికారాబాద్ జిల్లా డిఆర్డీఓ కృష్ణన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కృష్ణన్ మాట్లాడుతూ దోమ మండలంలోని అన్ని మహిళా సంఘాల నుండి రుణాలు బకాయలు లేని సంఘముల నుండి ఐదు మందిని ఎంపిక చేయడం జరిగిందని ఆ సభ్యులకు జీవనోఫాది కొరకై ఐకేపి ద్వారా రుణాలు మంజూరు చేస్తామని, బొంపల్లి గ్రామంలో ఎంపిక చేసిన సంఘం సభ్యులతో చేయు అప్పు యొక్క ప్రణాళికలను అడిగి తెలుసు కున్నారు.ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కృష్ణన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయం సాయన్న, మహిళా సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కరోనా సమయంలో నిరుపేదలను,చిరు వ్యాపారులను ఆదుకోవాలి

**..తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు కొలిపాక శ్రీనివాస్**



బెల్లంపల్లి మార్చి 22 ప్రజా పాలన ప్రతినిధి:కరోనా సమయంలో పేద నిరుపేదలను చిరు వ్యాపారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేఖ రాసినట్లు తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు, స్థానిక వ్యాపార సంఘం నాయకులు కొలిపాక శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కరోనా రెండవ దశ ఉధృతంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం లాక్ డౌన్ పెట్టకపోయినా ఈ వేసవి కాలంలో ఎండల ధాటికి తట్టుకోలేక కూలిలు, చిరు వ్యాపారులు, కరోనా మహమ్మారి వల్ల భయానికి బయటికి వెళ్ళలేక ,కూలికి పోలేక ఇళ్ళల్లో నే ఉంటూ ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఐతే గత సంవత్సరం కరోనా సమయంలో ప్రజలకు ఇచ్చినట్లుగానే ఆహారభద్రత కార్డు ఉన్నవారికి25 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి పదిహేను వందల రూపాయలను మరో మారు అందించాలని కోరారు. పాఠశాలలు మూసివేయడంతో ప్రైవేటు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బావించి వారికి 25 కిలోల బియ్యం రెండు వేల రూపాయలను అందించి ఆదుకోవడం ఎంతో హర్షణీయమని పేర్కొన్నారు. అదేవిధంగా చిరు వ్యాపారులకు కూలి జనాలకు కూడా 25 కిలోల బియ్యం 1500 రూపాయలు అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అసలు ఓ ప్లాన్ ఉందా..?

(మొదటి పేజీ తరువాయి)

ఇక నాలుగు అంశాలపై సమాధానాలు అడిగింది. ఆక్సిజన్ సరఫరా, అత్యవసర మందుల సరఫరా, వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న తీరుతోపాటు లాక్‌డౌన్‌లు విధించుకునే అధికారం రాష్ట్రాలకు వదిలేయాలన్న అంశాలపై సుప్రీంకోర్టు కేంద్రం అభిప్రాయాలను కోరింది.

## ప్రపంచ ధరిత్రీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

విశ్వవ్యాప్తంగా రోజు రోజుకూ తలెత్తుతున్న వాతావరణ మార్పులు తద్వారా మానవ జాతికి కలుగుతున్న కీడు మనిషి స్వయంకృపారాధమనే విషయాన్ని అందరమూ ఇప్పటికైనా గ్రహించాలన్నారు. కరోనా వంటి మహమ్మారీ రోగాలతో ధరిత్రికి పొంచిఉన్న ప్రమాదాలపై అవగాహన పెంచుకొని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన పిల్లలకోసం కేవలం డబ్బు సంపాయించడం ఆస్తులు కూడబెట్టడం మాత్రమే మనం చేయాల్సిన పనికాదన్నారు. ధరిత్రి సంరక్షణ పట్ల మనం ఎంత బాధ్యతగా వ్యవహరిస్తే.. భవిష్యత్తు తరాలకు మనం అంత ఆనందం పంచినవాళ్లమౌతామని, గుణాత్మక జీవనాన్ని అందించిన వారమౌతామని సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ధరిత్రీ దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు.

## 18 ఏళ్లు పైబడినవారికి.. 28 నుంచి రిజిస్ట్రేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఒకసారి రిజిస్ట్రేషన్ అయితే, టీకా వేయించుకునేందుకు తేదీని ఎంచుకునే సౌలభ్యం ఏర్పడుతుంది. దానికోసంహౌపక్కనే ఉన్న షెడ్యూల్ బటన్‌ను క్లిక్ చేయాలి.

పిన్‌కోడ్ ఎంటర్ చేసి, వెతికితే..దాని పరిధిలోకి టీకా కేంద్రాల జాబితా కనిపిస్తుంది.వాటి ఆధారంగా తేదీ, సమయాన్ని ఎంచుకొని కన్ఫర్మ్ బటన్‌పై క్లిక్ చేయాలి. ఒక్క లాగిన్‌పై నలుగురికి అపాయింట్‌మెంట్ తీసుకోవచ్చు. అలాగే తేదీలను మార్చుకొనే వెసులుబాటు కూడా ఉంది. అంతేకాకుండా టీకా కోసం ఆరోగ్య సేతు యాప్‌లో కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే వీలుంది.

## కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ను పునఃప్రారంభించాలని కలెక్టర్ కు మేయర్ జక్క వెంకట్ రెడ్డి వినతి



మేడిపల్లి, ఏప్రిల్22 (ప్రజాపాలన ప్రతినిధి) : కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెటడ్డి కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నాయకులతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతిని కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ను పనఃప్రారంభించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ తక్షణమే సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రారంభించడానికి తగు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీంరెడ్డి నవీన్ రెడ్డి, కేతావత్ సుభాష్ నాయక్, ఎంపల్ల అనంత్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి, పప్పుల అంజి రెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేసిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల, ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మిఖంగా సందర్శించి తనిఖీ చేశారు. ప్రతి విభాగములో చికిత్స పొందుతున్న రోగులను మరియు వైద్య సిబ్బందిని వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.జగిత్యాల జిల్లాలో రెండవ దశ కరోనా వ్యాధి సోకకుండ తీసుకొనవలసిన జాగ్రత్తలను ఖచ్చితంగా పాటించుటకు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. వైద్యాదికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందుబాటులో వుండాలని కోవిడ్ కు సంబంధించిన సామాగ్రిని అవసరమైన మందులను అందుబాటులో వుండేటట్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులను విస్మరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ సుదక్షణదేవి ఆర్ఎంఓ రామకృష్ణ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మండలంలో 26 మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వేములకొండ,వర్కట్ పల్లి,వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం 72 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 26 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హెూమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

## అబ్బాపురం లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



గొల్లపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లి మండలం లోని అబ్బాపురం గ్రామంలో లో నేడు ఉదయం సింగిలువిండో సంస్థ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎంపీపీ నక్కశంకర్ ప్యాక్స్ చైర్మన్ రాజసుమన్రావు సర్పంచ్ పురంశెట్టి పద్మ వెంకటేష్ ప్యాక్స్ డైరెక్టర్ వంగ దశరథు గ్రామ ముఖ్య నాయకులు సొసైటీ శిబ్బంది రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన




వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని నాగారం గ్రామంలో గురువారం రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగత్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ కు చెందిన షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు మహిళల రక్షణపై,మహిళల భద్రతపట్ల,రోడ్డు భద్రతల పట్ల షీ టీమ్ నిర్వర్తించే విధుల గురించి,రోడ్డు భద్రతలపై,కరోనా విజృంభిస్తున్న వేళ తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ యం కాశ గౌడ్,మైసోళ్ళ వసుమతి,కారోబార్ పావిరాల శ్రీను,బుంగ సునిల్,దుంపల స్వామిదాస్,బర్ల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు టీచర్లకు రాష్ట్రసర్కార్ 25 కిలోల సన్న బియ్యం పంపిణి ప్రారంభించిన అధికారులు



గొల్లపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి):కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ ప్రజలను పట్టి పీడిస్తున్న సందర్భంగా ప్రైవేట్ టీచర్లను ఆదుకోవాలని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రతి ఒక్క ప్రైవేట్ టీచర్ కు రెండు వేల రూపాయలతో పాటు 25 కేజీల సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టారు ఇందులో భాగంగా గొల్లపెల్లి మండల కేంద్రంలోని మండల విద్యధికారి కార్యాలయం ఆవరణలో కోవిడ్19 నిబంధనలు పాటిస్తూ ప్రైవేట్ టీచర్లకు 25 కిలోల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకర్ జెడ్పిటిసి జలంధర్ సింగిల్విండో చైర్మన్లు రాజ సుమన్ రావు జీ.వి మాధవరావు ఏఎమ్సీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి స్థానిక తహీశీల్దార్ నవీన్ కుమార్ ఎంఈఓ జమునదేవి నయాబు తహీశీల్దార్ సుమన్ సివిల్ సప్లయ్ అధికారి రాకేష్ డీలర్ రవీందర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దైవ ధర్శనంలో మార్పులు...

జగిత్యాల, ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలం పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దైవ దర్శనంలో మార్పులు చేశారు.జగిత్యాల జిల్లాలో కరోన కేసులు రోజు రోజుకు పెరగడంతో శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానంకు వచ్చే భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని భక్తులకు దర్శనం వేళలు మార్చారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే భక్తులకు దైవ సర్వదర్శనం అవకాశం కలదు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయం మూసివేయబడును. కావున భక్తులు గమనించగలరని ఈవో కాంతారెడ్డి తెలిపారు.




## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంట దిగుబడి - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల, ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రురల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఐకెపి ప్యాక్స్ వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి ఎకరాల మాగాణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతన్నల కోసం పాటుపడగ నేడు కోటిఎకరాలు దాటి కోటి 44 లక్షల ఎకరాల్లో పంట దిగుబడి సాధించటం దేశంలోనే తెలంగాణ ఒక రికార్డు అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించుకున్నామని ప్రతిపంటకు 14 వేల కోట్ల చొప్పున కేటాయిస్తూ రెండు పంటలకు 24 వేల కోట్లను కేటాయించిందని అన్నారు. 39 లక్షల రైతులకు 2400 కోట్లను రైతు భీమాకు కేటాయించి దేశంలో ఏ రాష్ట్రంలో రైతు భీమా లేదని రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 55 లక్షల ఎకరాల్లో వరిధాన్యం సాగు చేస్తున్నారని రెండవ స్థానంలో తమిళనాడు నిలిచిందని తెలిపారు. రైతు పండించిన ధాన్యం కొనుగోలుకై 20 వేల కోట్లను కేటాయించి అభ్యుదయ రైతులున్న జగిత్యాల జిల్లాలో వరిపంట కాకుండ డ్రాగన్ బొప్పాయి అరటి పందిరి సాగుల వైపు మొగ్గు చూపటం హర్షనీయమన్నారు. లక్ష్మీపూర్ గ్రామానికి 40 డబుల్ బెడ్ రూం ఇండ్లకు గాను 2కోట్ల 20 లక్షలు మంజూరు అయ్యాయని స్థలం సేకరించుకోవాలని గ్రామ సర్పంచును కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి సందీప్ రావు నక్కల రవీందర్ రెడ్డి ఆత్మ చైర్మన్ ఏలేటి రాజీరెడ్డి సర్పంచ్ చెరుకు జాన్ ఏఎంసీ డైరెక్టర్ రాజిరెడ్డి ప్యాక్స్ డైరెక్టర్ రాజిరెడ్డి చంద్రరెడ్డి సత్తి రెడ్డి ప్యాక్స్ సీఈవో వేణు ఏపీఎం గంగాధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని 33వ వార్డులో సిసి రోడ్డు మరియు డ్రైనేజీలుపై ఆర్సీసి స్లాబ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకర స్థాయిలో ఉందన్నారు. ప్రజల్లో ప్లాస్టిక్ వాడకం తడి పోడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పించేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి వార్డులో ఇంటింటికి గోడలపై ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లు తయారు చేయించి అన్ని వార్డుల్లో అతికించి ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది పెంపు వాహనాల పెంపు డీజిల్ భారం లాంటి సమస్యలు ఉత్పన్నమై చివరికి పట్టణ ప్రజలపై ఆర్థిక భారంపడే అవకాశం ఉందన్నారు. చైర్పర్సన్ బోగ శ్రావణి మాట్లాడుతూ కరోనా కారణంగా సుమారు ఎనిమిది నెలల అభివృద్ధి కుంటు పడిందని ప్రస్తుతం పట్టణ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. కాంట్రాక్టర్లు పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కమిషనర్ మారుతి ప్రసాద్ స్థానిక కౌన్సిలర్ బండారి రజని నరేందర్ కౌన్సిలర్లు కుసరి అనిల్ కోరే గంగమల్లు పిట్ట ధర్మరాజు నాయకులు కూతురు శేఖర్ వోళ్లెం మల్లేశం కత్రోజు గిరి పుల్ల మల్లయ్య పుల్ల గట్టయ్య డిఈ లచ్చిరెడ్డి ఏఈ ఆయుబ్ ఖాన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరోనా ప్రభావంతో సాదాసీదాగా సర్వ సభ్య సమావేశం



మల్లాపూర్, ఏప్రిల్ 22 ప్రజాపాలన ప్రతినిధి : కరోనా పాజిటివ్ కేసులు ఉధృతంగా రావడంతో మల్లాపూర్ మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ కాటిపెల్లి సరోజన అద్దిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి స్థానిక గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోనా నిర్ధారణ పరీక్షలు మరియు కరోనా వ్యాక్సినేషన్ రెండు ఒకే చోట నిర్వహించడం సరికాదని ఆసుపత్రికి వచ్చేందుకు ప్రజలు భయపడుతున్నారు. కరోనా నిర్ధారణ పరీక్షలు మరోచోటుకు మార్చాలని సాతారం ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ ఆరోగ్య శాఖ అధికారి రాకేష్ దృష్టికి తీసుకువచ్చారు. పై అధికారులు మరో చోటును చూపిస్తే ఆ చోట క్యాంపు వేస్తామని వైద్యాధికారి స్పందించారు. ఈ సమస్యను ఆర్డీవో కు వివరించి కరోనా నిర్ధారణ పరీక్షలు మరోచోటుకు మారుస్తామని ఎంపిడివో రాజశ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ శ్రీనివాస్, సూపరింటెండెంట్ వేంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ 52 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ




కొత్తగూడెం, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:కామ్రేడ్ లెనిన్ జయంతి మరియు సిపిఐ ఎంఎల్ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని ఐ ఎఫ్ టి యు.కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి వి.నతీష్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ఆజాద్ మాట్లాడుతూ.ప్రపంచంలో తొలిసారిగా మార్క్సిజాన్ని రష్యా దేశపు భౌతిక పరిస్థితికి అనుగుణంగా అనుభవింప చేసి విప్లవం విజయవంతం చేసిన కామ్రేడ్ లెనిన్ జయంతిరోజునే 1969 ఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ ఆవిర్భవించిందనిఅన్నారు .నాటి నుంచి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి పోరాడుతుందని అతివాద మితవాద ధోరణులుఎదుర్కొంటూ ముందుకు సాగుతుందని అన్నారు ఈ పాలకులు విధానాలకు వ్యతిరేకంగా రైతు వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతు వ్యతిరేక చట్టాలను రద్దు కై వై పోరాడుతూ ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు .బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందని ముఖ్యంగా పోడు భూముల రక్షణకై పోడు భూములకు పట్టాలు ఇచ్చేంత వరకు ఉద్యమిస్తామని అన్నారు.దినోత్సవ స్ఫూర్తితో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు ఏం చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా. పాల్గొన్న పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు కృష్ణ నరసింహ చంద్రకళ. సమ్మయ్య .విజయ్. రాజశేఖర్ .కళ్యాణ్ .సంధ్య మరియమ్మ. లక్ష్మి.తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి గుడికి సీసీ కెమెరాలను అందజేసిన మేకల భాస్కర్ రెడ్డి

మేడిపల్లి, ఏప్రిల్22 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ బీరప్పగడ్డలోని సీతారామచంద్ర స్వామి గుడికి ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి కుమారుడు మేకల భాస్కర్ రెడ్డి సీసీ కెమెరాలను అందజేశారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాస్కర్ రెడ్డి అనంతరం గుడి కమిటీ సభ్యులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకల భాస్కర్ రెడ్డిని గుడి కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ మేకల శివా రెడ్డి, నేర్థం భాస్కర్ గౌడ్, ఆగం రెడ్డి, పండ్ల కిషన్ గౌడ్, మల్లేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు



## నూతన చట్టాలను రద్దు చేయడమే లెనిన్ కు ఘనమైన నివాళులు:ఎస్ ఎఫ్ ఐ

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:లెనిన్ 151వ జయంతిని పురస్కరించుకొని జూలూరుపాడు మండలం లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి పవన్ కుమార్ బోడ అభిమిత్రలు మాట్లాడుతూ లెనిన్ చేసిన పోరాటాలు మరవలేనిది అన్నారు. అతను ఇరవై నాలుగు గంటలు విప్లవ చర్యా కై పాట పాడిన వ్యక్తి అని అన్నారు. రష్యా సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ దేశానికి మొదటి అధినేత అని అన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడలు రైతు చట్టాలు మరియు నూతన విద్యా విధానం ఇలాంటివి రద్దు చేసినప్పుడే లెనిన్ కు మనం నిజమైన నివాళులర్పించడం జరుగుతుందని అన్నారు. యావత్ భారతదేశం అంతటా లెనిన్ బాటలో నడిచి నిత్యం ప్రజల సమస్య కై పాటుపడాలని అన్నారు. కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడులు ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ గుజరాత్ మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో అమల ఆయన అన్నారు. వీటిపై పోరాటం చేయకపోతే హరియానా ఇతర ఇంకా రాష్ట్రాలపై ప్రభావం పడుతుందని అన్నారు. వీటివల్ల నిరుద్యోగం పెరుగుతుందని అన్నారు.శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా ప్రైవేట్ యాజమాన్యాల కి ఇష్టారాజ్యంగా అప్పు చెప్పారని అన్నారు. అంతేకాకుండా కార్మికులకు రైతులకు విద్యార్థులకు ఉరితాడుగా మారం అన్న చట్టాలను రద్దు అయ్యే వరకు పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈరోజు యువత పెడదారి పట్టకుండా లెనిన్ బాల్యం నుండి చేసిన పోరాటాల్లో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి. పవన్ గగన్ చరణ్ ప్రసాద్ పృథ్వీరాజ్ వికాస్ శివ మనోజ్ తదితరులు పాల్గొన్నారు..




ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన **బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.**
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో **మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.**
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. **కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.**
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ **మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.**

ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
ఫూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్,జై ఫూలే, జై భారత్

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**శుక్రవారం 23, ఏప్రిల్ 2021**


# ప్రైవేట్ స్కూళ్ళను రద్దు చేయటమే పరిష్కారం!

**ఆకునూరి మురళి,**
**ఐ.ఎ.ఎస్**

నాణ్యమైన విద్య అందాలంటే దేశంలో ప్రైవేట్ పాఠశాలలను పూర్తిగా రద్దు చేయడం ఒక్కటే పరిష్కార మార్గంగా కనవడుతుంది. అప్పుడు ముఖ్యమంత్రుల పిల్లలు, మనుమలూ మనుమరాళ్ళు, అధికారుల పిల్లలు, ధనవంతుల పిల్లలు, పేద వారి పిల్లలు అందరినీ ప్రభుత్వ బడిలో మాత్రమే చదివించాల్సి వుంటుంది. దాంతో బడుల పని విధానం, సౌకర్యాలు, విద్య నాణ్యత అన్నీ మెరుగవుతాయి. మండలానికి ఆరు నుండి పది పాఠశాలలు పెట్టి మిగతా చిన్న గ్రామాలకు రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలల సంఖ్య తక్కువై, సౌకర్యాలు మెరుగై విద్యా ప్రమాణాలను పెంపొందుతాయి. భారత రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రభుత్వమే అందరికీ నాణ్యమైన విద్యను అందించాలి. ఏ దేశంలో అయినా పేదరికం పోయిందంటే, బాగా అభివృద్ధి జరిగిందంటే దానికి పునాది పాఠశాల విద్య, కాలేజి విద్య, విశ్వవిద్యాలయ విద్య అనేది చారిత్రక సత్యం. కానీ మన దేశంలో ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టులకిచ్చే ప్రాజెక్టు పనుల మీద ఉన్నంత శ్రద్ధ పిల్లలకు నాణ్యత కల్గిన చదువు చెప్పించడం మీద పెట్టలేకపోతున్నారు. సివిల్ ఇంజనీరింగ్ ప్రాజెక్టులు, రియల్ ఎస్టేట్ లావాదేవీలు ఎన్నికలకు అవసరమైన డబ్బు సమకూరుస్తాయి. సర్కారు బడుల మీద పెట్టే పెట్టుబడులు డబ్బులు రాల్చవు కదా! అందుకే రాజకీయ నాయకులకు విద్య మీద సమయం వెచ్చించడం శుద్ధ దండగ అనిపిస్తుంది. అయితే, రాజకీయ చిత్తశుద్ధి ఉంటే అందరికీ నాణ్యమైన విద్య అందించడం మనకు అసాధ్యమేమీ కాదు. ఎలానో చూద్దాం. నేను కలెక్టర్‌గా పని చేసిన ఒక జిల్లాలో ప్రైవేట్ విద్య, ప్రభుత్వ విద్య ఎలా ఉందో విశ్లేషించి చెబుతాను. జిల్లాలో వున్న ఒక ప్రైవేట్ బడిలో ప్రతి 38 మంది విద్యార్థులకు ఒక టీచరు వుంటే, ఆ జిల్లాలో ప్రభుత్వ బడులలో ప్రతి 17 మంది విద్యార్థులకు ఒక టీచర్ వున్నారు. ప్రైవేట్ యాజమాన్యం ప్రతీ విద్యార్థి మీద సగటున ప్రతి సంవత్సరం రూ.6,200 ఖర్చు పెట్టి (ప్రైవేట్ యాజమాన్యం తల్లిదండ్రుల నుండి ఎంత మొత్తం రాబడుతున్నది అనేది వేరే విషయం) 86 శాతం విద్యార్థులకు నాణ్యతలో 'ఏ' గ్రేడ్‌లో తీర్చి దిద్దగలిగితే, మన సర్కారు బడులలో ప్రభుత్వం సగటున విద్యార్థికి ప్రతీ సంవత్సరం రూ.35,000- ఖర్చు పెట్టినా 67శాతం విద్యార్థులు 'సీ' గ్రేడు కంటే దాటలేకపోతున్నారు. ప్రైవేట్ యాజమాన్యం ఒక టీచరుకు నెలకు రూ.5,000 -నుండి రూ.20,000 వరకు (సబ్జెక్టును బట్టి) చెల్లిస్తుంటే ప్రభుత్వం నెలకు ఒక టీచరుకు రూ.35000 నుండి రూ.1,20,000వరకు చెల్లిస్తుంది. మరి, లోపం ఎక్కడ వుంది? ప్రభుత్వ పరిపాలనలోనే అని చెప్పక తప్పదు. ఇదే జిల్లాలలో (వెనకబడిన జిల్లా) ఒక మండలంలో పరిస్థితి విశ్లేషిస్తే నాలుగు పెద్ద గ్రామాలలో వున్న ప్రైవేట్ బడులలో 4500 మంది విద్యార్థులు చదువుతూ ఉంటే అదే మండలంలో 36 గ్రామాలలో వున్న ప్రభుత్వ బడులలో 1400 మంది చదువుతున్నారు. ఆ మండలంలో పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు అప్పులు చేసి సంవత్సరానికి ఒక్కొక్క విద్యార్థికి రూ.15,000 నుండి రూ. 30,000 వరకు ఫీజులు కడుతున్నారు. మిగతా మధ్యతరగతి కుటుంబాలు, ఒక మోతాదులో వున్న పెద్ద రైతులు వారి కుటుంబాలను పెద్ద పట్టణాలలో పెట్టి, పిల్లలను ప్రైవేట్ కాన్వెంట్ స్కూళ్లలో చదివించుకుంటున్నారు. 'ప్రభుత్వ బడులలో చదివించాలంటే నామోషీగా అనిపిస్తుంది' అని ఒక గ్రామంలో తల్లిదండ్రులు నాతో అన్నారు. పక్క ఇంటి వాళ్ల పిల్లలు టిప్ టాప్‌గా తయారై టై, బూట్లు వేసుకొని మండల కేంద్రంలోని ప్రైవేట్ బడికి వ్యాన్‌లో పోతుంటే మా పిల్లలను దీనావస్థలోవున్న ఊళ్లోని ప్రభుత్వ బడికి ఎలా పంపించాలని వారు వాపోయారు. ఇటీవలి కాలంలో వాట్సాప్‌లో ఒక 'బొమ్మ' విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ప్రైవేట్ బడి భవనం బ్రహ్మాండంగా వుంటుంది కాని ప్రైవేట్ టీచరు ఒక పెంకుటింటిలో నివసిస్తుంటారు. అదే ప్రభుత్వ బడి విషయానికి వస్తే ప్రభుత్వ బడి భవనం అధ్వాన్న స్థితిలో వుంటుంది. కాని ప్రభుత్వ టీచరు ఇల్లు జిల్లా ముఖ్య పట్టణంలో బ్రహ్మాండంగా వుంటుంది. పరిస్థితిని అర్థం చేసుకోవడానికి చాలా చక్కని ఉదాహరణ అది. మరో సంఘటన%--% నేను 16 సంవత్సరాల క్రితం చైనాకు వెళ్ళినప్పుడు గ్రామాలలో నాకు కనిపించిన దృశ్యాన్ని ఇక్కడ ప్రస్తావించుకోవాలి. అక్కడ గ్రామంలో ఆధునికమైన భవనంలో ప్రభుత్వ బడులు, ప్రభుత్వం కట్టించిన భవనాలలో టీచర్లు నివాసం వుంటారు. అక్కడి ప్రభుత్వం 1950లలో ప్రాథమిక విద్య మీద పెట్టిన పెట్టుబడి, శ్రద్ధ వల్లనే ఈ రోజు చైనా ప్రపంచంలోనే ఒక అగ్రగామి దేశంగా భాసిల్లుతోంది. 'మీరు ప్రభుత్వ బడులకు మీ పిల్లలను ఎందుకు పంపించరు?' అని నేను చాలా గ్రామాలలో తల్లిదండ్రులను అడిగితే వారు నాకు ఈ విషయాలను చెబుతుండేవారు: ఇంగ్లీషు మీడియం లేదుబీ మరుగు దొడ్లు, శుభ్రమైన తాగు నీరు, తరగతి గదిలో ఫర్నీచర్ వంటి కనీస సౌకర్యాలు ఉండవుబీ బోధనలో నాణ్యత వుండదు అన్నారు. అంతేకాదు, ఎల్‌కేజీ, యూకేజీలు లేకపోవడాన్నీ వారు ఎత్తి చూపారు. ఒక ప్రైవేట్ బడి యజమాని ఎవరు అంటే కృష్ణా రెడ్డి అనో, శ్రీనివాస్ రావు అనో (ఉదాహరణకు) ఒక పేరు చెబుతారు. అదే మీ వూరిలో వున్న సర్కార్ బడి యజమాని ఎవరు అంటే ప్రభుత్వం అని చెబుతారు. ఇక్కడ సమస్యల్లా ఏమిటయ్యా అంటే? అదే కృష్ణా రెడ్డి, శ్రీనివాస్ రావు బడులలో విద్యా నాణ్యతకు సంబంధించి, బడిలోని సౌకర్యాలకు సంబంధించి తీసుకునే చర్యలు మనకు ప్రభుత్వ బడులలో కానరావు. అక్కడ ఉపాధ్యాయులు స్కూలు యజమానులకు జవాబుదారీగా వుంటారు. మరి ప్రభుత్వ బడుల ఉపాధ్యాయులు ఎవరికి జవాబుదారీగా వుంటారు అనేదే పెద్ద ప్రశ్న. కొంత మంది అనొచ్చు వారు ప్రభుత్వానికి జవాబుదారీతనం వహించాలి అని, కానీ ఇక్కడ రెండు ప్రశ్నలు ఉద్భవిస్తాయి. ఒకటి, విద్యకు సంబంధించినంత వరకు ప్రభుత్వం కనపడని ఒక విచిత్ర వ్యవస్థ. రెండు, ప్రభుత్వానికి ఉపాధ్యాయులు భయపడుతున్నారా? లేక, ఉపాధ్యాయులకు ప్రభుత్వాలు భయపడుతున్నాయా? అన్నది. దీనికి పరిష్కార మార్గంగా తల్లిదండ్రులను సమీకరించి కమిటీగా ఏర్పరచి ఆ కమిటీలను పటిష్ఠ పరిచి వారికి బడి పరిపాలనలో భాగస్వామ్యం కల్పించి ప్రతి తల్లి/ తండ్రి ప్రతి విద్యార్థికి సంవత్సరానికి వెయ్యి రూపాయలు (రెండు విడతలలో) స్కూల్ కార్పస్ ఫండ్ కింద కట్టించగల్గితే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులను ప్రశ్నించే అధికారం వస్తుంది. విద్య నాణ్యతను సమీక్ష చేసుకునే సామర్థ్యం సహజంగా వస్తుంది. ప్రజల భాగస్వామ్యం లేకపోతే ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చు పెట్టినా ప్రభుత్వ బడులు బాగుపడవు. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతీ రూపాయి తల్లిదండ్రుల కమిటీ ద్వారానే ఖర్చు పెట్టించగలిగితే పనుల నాణ్యత, వేగం పెరుగుతుంది. పాత తరంలో ప్రైవేట్ బడులు లేని కాలంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ బడులలో నాణ్యత, ఉపాధ్యాయులలో దృఢ సంకల్పం బాగా కనపడేవి. అప్పుడు గ్రామంలోని మోతుబరులు, అక్కడే నివసించే ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు వారి పిల్లలను ప్రభుత్వ బడులలోనే చదివించే వాళ్ళు. వారు శ్రద్ధగా బడిలో జరిగే కార్యక్రమాల నాణ్యతను పరిశీలించేవారు. ఉపాధ్యాయులు జవాబుదారీగా ఉండేవారు. ఇప్పుడు ఏ ప్రభుత్వ ఉద్యోగి (గ్రామ పంచాయితీ కార్యదర్శితో సహా) గ్రామంలో నివసించడం లేదు (అంగన్‌వాడి టీచరు తప్ప). చాలా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు కూడా నివసించడం లేదు. పెద్ద రైతులు, ప్రజా ప్రతినిధులు వారి కుటుంబాలను పట్టణాలలో పెడుతున్నారు. పేద కుటుంబాలు మాత్రమే వారి పిల్లలను ప్రభుత్వ బడులలో చదివిస్తున్నాయి. వారికి ఉపాధ్యాయులను ప్రశ్నించే సామర్థ్యం గాని, వారి పిల్లలకు సంబంధించి చదువును పరిశీలించే జ్ఞానంగాని లేవు. అమెరికాలోనూ, యూరప్ దేశాలలోనూ 'స్కూల్ డిస్ట్రిక్ట్' అనే విధానం వుంటుంది. అంటే ఆవాసంలోని పిల్లలందరూ ప్రభుత్వ బడులలో విధిగా చదివించాలి. అక్కడ రెసిడెన్షియల్ స్కూళు చాలా తక్కువగా వుంటాయి. మన ఊరికి దగ్గరలోనే మంచి స్కూల్ ఉన్నట్లయితే దూరంగా వున్న గురుకుల పాఠశాలలకు (ప్రైవేట్ కార్పొరేట్, ప్రభుత్వం.. ఏదైనా కావొచ్చు) పిల్లలను పంపాల్సిన అవసరం వుండదు కదా! నాణ్యమైన విద్యకు ఖరీదైన గురుకుల పాఠశాలలు పరిష్కారమే కాదు. గురుకుల పాఠశాలలో చదివే పిల్లలు వారి బాల్య హక్కులను, తల్లిదండ్రులు పిల్లలతో గడపాల్సిన సంతోష కాలాన్ని కోల్పోతున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అన్ని తరగతులకు ఇంగ్లీషు మీడియంను తక్షణమే (10వ తరగతి తెలుగు మీడియం తప్ప) ప్రవేశ పెట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇక్కడ చర్చించిన విషయాలను, మన సమాజ పరిస్థితులను, రాజకీయ వ్యవస్థను, కుల వ్యవస్థను పరిశీలిస్తే నాణ్యమైన విద్య అందాలంటే దేశంలో ప్రైవేట్ పాఠశాలలను పూర్తిగా రద్దు చేయడం ఒక్కటే పరిష్కార మార్గంగా కనవడుతుంది. అప్పుడు ముఖ్యమంత్రుల పిల్లలు, మనుమలు/ మనుమరాళ్ళు మంత్రుల పిల్లలు, అధికారుల పిల్లలు, ధనవంతుల పిల్లలు, పేద వారి పిల్లలు అందరినీ ప్రభుత్వ బడిలో మాత్రమే చదివించాల్సి వుంటుంది. దాంతో బడుల పని విధానం, సౌకర్యాలు, విద్య నాణ్యత అన్నీ మెరుగవుతాయి. మండలానికి ఆరు నుండి పది పాఠశాలలుపెట్టి మిగతా చిన్న గ్రామాలకు రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలల సంఖ్య తక్కువై మంచి సౌకర్యాలు, మెరుగైన సమీక్షల ద్వారా విద్య ప్రమాణాలను పెంపొందించుకోవచ్చు. అన్ని కులాల విద్యార్థులు ఒకటే బడికి పోవడం ద్వారా విద్యార్థుల మధ్య సౌభ్రాతృత్వం, సుహృద్భావం ఏర్పడుతుంది. కుల వ్యవస్థ కూడా బలహీన పడటానికి అవకాశం ఏర్పడుతుంది. నాణ్యమైన విద్య అందించే మానవ వనరులు, సాంకేతికత, ఆర్థిక వనరులు మన దగ్గర ముఖ్యంగా మన రాష్ట్రానికి పుష్కలంగా ఉన్నాయి. కావాల్సిందల్లా.. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రాథమిక హక్కుగా అందించాలి అనే నిబద్ధత ప్రభుత్వాలకు ఉండడమే! ఈ విషయంలో సర్కారు చిత్తశుద్ధి చూపితే రాష్ట్రంలో, దేశంలో పేదరికం లేకుండా చేయొచ్చు. ఒక లౌకిక సమాజాన్ని, బంగారు బంగారు భారతాన్ని నిర్మించవచ్చు.

**(దేశ పౌరుడిగా)**

## రైతన్నా...తుర్యే సలాం..

బంజరు భూమిని
పచ్చని పైరుగా మార్చి
ఆశల విత్తనాలను జల్లుతూ
అదృష్ట ఫలాన్ని పరిక్షించుకుంటూ
దుమ్మనక ధూళనక
రేయనక పగలనక
ఎండనక వాననక
కలత చెందక కలవర పడక
మన్నును మాణిక్యంలా
మలిచే రైతన్నా
సలాం, తుర్యే సలాం.
రెక్కాడితే గాని
డొక్కాడని జీవనం
గుక్కెడు నీళ్ళు కరువైనా
బుక్కెడు మెతుకులు అరువైనా
గంపెడు ఆశలతో ముందుకు నడిచే
జనం కడుపు నింపి, కన్నీరు తుడిచే
అన్నదాతవు, కృషీవలుడవు నీవు
సలాం, తుర్యే సలాం.
అకాల వర్షాలు వికారం చేసి
వెన్ను విరిగిన కంకులు చూసి
తాలు గింజలతో నష్ట పోయి
కలత చెంది కృంగి పోయె
మన పంటకాపు
పనికి మాలిన పథకాలు
వల్ల మాలిన నల్ల చట్టాలు
పేగు మాడ్చే ఆర్డినెన్సులు
మాటలతో మాయచేసే నేతన్నలు
సొమ్ము చేసుకొనే కార్పొరేటు రాబందులు
అందుకే హలం పట్టుకొన్న రైతన్నకు
కలం పట్టుకొని అండగా నిలుద్దాం
దేశాభివృద్ధికై పురోగమిద్దాం.

# ఉద్యమపాటమ్మ ఆచూకీ ఎక్కడ ?

సమాజంలో ఏ ఉద్యమచరిత్ర తీసుకున్న,ఆ విషయంలో పాటమ్మ కీలకపాత్ర వహించిందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.ప్రస్తుతం చలనచిత్రరంగం చాలా అభివృద్ధిచెంది వాణిజ్య,వ్యాపారాత్మకంలో భాగంగా ఎన్నోపాటలు వస్తున్నా,అవి కేవలం ఉల్లాసానికి,ఉత్సాహానికి మాత్రమే పరిమితమయ్యాయని చెప్పవచ్చు.కానీ సమాజ పరిణామంలోభాగంగా మార్పుకు లోనుచేసే ప్రతివిషయాన్ని,సమాచారాన్ని యావత్తు సమాజానికి పరిచయం చేసింది కేవలం ఉద్యమపాటలే అని చెప్పడంలో ఎలాంటి అవాస్తవంలేదు.

మొట్టమొదటగా పాట అనేది పల్లెల్లో పురుడుపోసుకొని,పనిలో అలసత్వానికి చోటివ్వకుండా పల్లెభాషలలో ఒకరినొకరుపై వ్యంగ్యంగా, హాస్యంగా,మనుషులచరిత్ర తెలిపేవిధంగా,కుటుంబాల జీవనవిధానం గురించి,క్రమంగా ఉద్యమపోరాటాలచరిత్ర,రామాయణం,మహాభారతం,ఇతిహాసాల గురించి పల్లెపాటలను జానపదాలుగా కట్టి పాడుకుంటూ,అక్షరాస్యత లేకున్నా పదేపదే పాడుకుంటూ మదిలో భద్రపరచుకోవడం జరిగింది.ఆతర్వాత సామ్రాజ్యవాదానికి,రాచరికానికి,పెట్టుబడిదారీ వ్యవస్థకు,రాజ్యపాలనలోని లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ ఎన్నోపాటలు వచ్చి మారుమూలపల్లెలకు చేరి ప్రజలను చైతన్యపరచడంలో కీలకపాత్ర వహించారని చెప్పడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.ప్రస్తుత తరుణంలో ఒక్క విషయాన్ని చేరవేయాలి అంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఎన్నో నూతన ఆవిష్కరణలు జరిగి,వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకుచేరి ఆలోచింపజేస్తుంది.కానీ ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేనప్పుడు మారుమూల ప్రజలను చైతన్యంచేస్తూ ఎన్నో సామాజిక ఉద్యమాలలో విజయం సాధించడానికి కారణం ఉద్యమకారులపాత్ర ఎంత ఉన్నదో,చైతన్యపరచడంలో పాటలపాత్ర కూడా అంతే ఉన్నదని చెప్పవచ్చు.

ప్రస్తుతం కాలక్రమేణా వచ్చిన మార్పులలో భాగంగా అక్షరాస్యత పెరిగిన,ఎందరో మేధావులు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న వాస్తవిక సమాచారాన్ని తెలియజేయడానికి రచనలు,ఉపన్యాసాలు,చర్చల ద్వారా సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేసినప్పటికీ అది అనుకున్నంత రీతుల్లో ప్రజల్లోకి వెళ్లలేకపోతుంది.మరీముఖ్యంగా గ్రామీణసమాజంలో సామాజిక,ఆర్థిక,రాజకీయ,విద్యలో వెనుకబడి ఉండటం కారణం కావచ్చు.అదే పాటరూపంలో బయటకివస్తే వివిధరూపాలలో ఆలస్యంగానైనా అందులోని సారం అర్థంచేసుకోవడానికి వీలుకలిగి,సమూహాలలో చర్చకు దారితీస్తుందని చెప్పవచ్చు.అంతెందుకు ఒక దశాబ్దం కిందట జరిగిన ప్రత్యేక తెలంగాణరాష్ట్ర ఉద్యమంలో పాటయొక్క ప్రాధాన్యత గురించి అందరికీ తెలిసిందే.ప్రతి పల్లెలలో జనాలను చైతన్యం చేయడానికి ఉద్యమంలో పాల్గొనేలా చేసిన అంశాలలో ఉద్యమ పాటలకు ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నదని చెప్పవచ్చు.ఎక్కడ చూసిన ధూమ్ ధామ్ కార్యక్రమాలు ఏర్పాటుచేసి మన కవులు పాటలు రాస్తే,కళాకారులు గోసి గొంగడి వేసుకొని,కాళ్లకు గజ్జెలుకట్టి పాటపాడుతూ దుంకుతుంటే,డప్పుకళాకారుల వాయిద్యాలతో దానికి హాజరైన ప్రజలంతా కోరస్ అందిస్తూ,నాట్యమాడిన సందర్భాలెన్నో చూసాము.పాటమధ్యలో జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ,ప్రజలకు అర్ధమైన రీతిలో బోధిస్తూ,ఆలోచింపచేయడంలో కీలకంగా మారిందని చెప్పవచ్చు.ఈ ఉద్యమ నేపథ్యంలో మనరాష్ట్రంలో ఎంతోమంది రచయితలు,జానపదగాయకులు వెలుగులోకి వచ్చి రాష్ట్రానికి పరిచయమయ్యారు.కానీ ప్రత్యేకరాష్ట్ర ఆవిర్భావం తర్వాత రాజకీయ చదరంగపు ఆటలలో మనకవుల కలాలకు సంకెళ్లు పడితే,గాయకుల గొంతులు మూగబోయాయని చెప్పవచ్చు.

ప్రస్తుతం సమాజంలో ఎన్నోసమస్యలు వెల్లువెత్తుతున్నాయి.ఓపక్క నిరుద్యోగిత విజయతాండవం చేస్తుంటే,విద్య,వైద్యం కార్పొరేటీకరణ జరిగి సామాన్యులకు అందని ద్రాక్షగా మారుతోంది.ప్రైవేటీకరణలో భాగంగా సామ్రాజ్యవాదుల కబంధహస్తాలలోకి వెళ్లి,సామాన్యులకు రాజ్యాంగపరంగా దక్కాల్సిన హక్కులను కాలరాస్తున్నాయని చెప్పవచ్చు.రాష్ట్రంలో,దేశంలో నిత్యావసర సరుకులతో పాటు అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగి ప్రజలకు కంటనీరు తెప్పిస్తున్నాయి.ఇలా సమస్యల గురించి చెప్పుకుంటూ పోతే ఎన్నో మరెన్నో ఉంటాయి. వీటిగురించి మాట్లాడే నాయకులు కరువయ్యారు.కానీ వీటిని నియంత్రణలోకి తేవడానికి ప్రజలకు వాస్తవిక సమాచారాన్ని వివరిస్తూ క్షేత్రస్థాయిలో వారిని చైతన్య పరచాలంటే పాటయొక్క ఆవశ్యకత ఉన్నది. కానీ ఆపాట చిరునామా లేకుండాపోయి,యావత్తు సమాజాన్ని ఒకింత భయాందోళనలకు గురిచేస్తుందని చెప్పవచ్చు.

కవులు,కళాకారులకు సమాజంలో గుర్తింపు వచ్చిందంటే ముఖ్యంగా ప్రజలు ఆదరించడవే.కానీ ఏ ప్రజలైతే మీమాటలు,పాటలకు ఆకర్షింపబడి,నమ్మి మీరుచెప్పిన దారిలో నడవడం మొదలు పెడితే,ఆ నమ్మకాన్ని తాకట్టుపెట్టి స్వప్రయోజనాలకు లోబడి పాలకపక్షం వేసిన ఎరకు పడిపోయి,వివిధ రాజకీయపార్టీలు వేసే వలలో చిక్కుకుపోయి,సామాన్య జనాల ఇబ్బందులను పట్టించుకోకుండా మారిపోతున్నారని చెప్పవచ్చు.అంతెందుకు సమాజంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలన్న,వ్యతిరేక కార్యకలాపాలకు పూనుకునే ప్రభుత్వాలను కూలద్రోసె శక్తిసామర్థ్యాలు పాటలకున్నాయనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.అలాంటి పాట ప్రస్తుతం ఎక్కడ బంది అయిపోయిందో యావత్తుసమాజం పరిశీలిస్తూవస్తున్నది.

రాష్ట్రంలో,దేశంలో కవులు,కళాకారులకు కొదవలేదు.సంవత్సరం పొడవునా పారేసెలయేరులా,పాత నీరుపోతే కొత్తనీరు వచ్చేవిధంగా,ఎందరో ఉన్నారు.ఇప్పటికైనా తమకలాలకు,గళాలకు పనిచెప్పుతూ ప్రజల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఎక్కడైనా పాట ప్రతిపక్షపాత్ర వహించినప్పుడే పాలకపక్షం ప్రజామోదం అయిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది.అలాగే ప్రభుత్వాలు సైతం వారిపై కట్టగట్టి ధోరణికి పాల్పడనప్పుడే,ప్రజలలో వారిపై నమ్మకం కలుగుతుంది.ఎల్లవేళలా పాట ప్రజలపక్షాన నిలిచి,ఎప్పటికప్పుడు వారిసమస్యలను విశ్లేషిస్తూ,ప్రభుత్వం కొనసాగించే ప్రజావ్యతిరేక కార్యకలాపాలను ఎండగడుతూ,పాటలను రచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

ప్రజల కష్టాలను దగ్గరుండి,ప్రత్యక్షంగా చవిచూసి,పాటలు రచించి,పాడే కళాకారులు వివిధ రాజకీయపదవులు అధిరోహించడం వరకు ఎదగడం శుభపరిణామమే.కానీ ప్రభుత్వంలో ఉండి ప్రజలసమస్యలను పట్టించుకోవడానికి అవకాశం లేనప్పుడు,ఆ పదవులవలన లాభం ఏమిటో బేరీజు వేసుకోవాల్సిన అవసరం సైతం ఎంతైనా ఉన్నది.ప్రస్తుతకాలంలో దేశంలోగాని,రాష్ట్రంలోగాని ఎన్నోసమస్యలతో విజయతాండవం చేస్తున్నాయి.అభివృద్ధి అంతా పత్రాలకే పరిమితమైంది.కానీ క్షేత్రస్థాయిలో ఆశించిన మార్పులు జరగడం లేదన్నది ముమ్మాటికి వాస్తవం.ప్రస్తుత రాజకీయాలుసైతం ఓటుకునోటు,మద్యం ఏరులై పారించడం,అధిక ధనం ఖర్చుపెట్టి గెలుపొందిన తర్వాత దానికి అధికరేట్లు సంపాదించుకునేలా వ్యవహరిస్తూ,రాజకీయాల అర్థాలను మారుస్తున్నారు.రాజకీయ నాయకులకు కేవలం ఎన్నికల సమయాలలో మాత్రమే ప్రజలు గుర్తొస్తున్నారు.ఈ సాంప్రదాయాన్ని విడనాడేందుకు,ప్రజలను చైతన్యం చేయడానికి,వారి సమస్యలకు పరిష్కార మార్గాల దారినిచూపేవిధంగా ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు ఎదురొడ్డి పోరాటానికి ప్రజల పక్షాన నాయకత్వం వహించే పాట మరల పురుడుపోసుకోవాలిసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

రాజకీయ పార్టీలకో,వ్యక్తులకో,సంస్థల కోసం కాకుండా ప్రజలకోసం పాటలు రావాల్సిన అవసరం ఉన్నది.అలాగే యావత్తు కళాకారులందరూ ఒక్కతాటిపైకివచ్చే వాతావరణం పెంపొందించుకుని ప్రజలపక్షాన నిలవాలని ఆశిద్దాం.

**డా.పోలం సైదులు ముదిరాజ్ ,**
**9441930361.**



## చలివేంద్రం ప్రారంభం

వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని గోకారం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం గోకారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎర్ర చిన్న రామయ్య జ్ఞాపకార్థం ఆయన మనవడు ఎర్ర రవి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ తుర్కపల్లి మాధవి సురేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని తాత జ్ఞాపకార్థం ఎర్ర రవి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజ్, వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాలనర్సింహా వార్డు సభ్యులు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా జాగ్రత్తల పై ఎమ్మెల్యే ప్రచారం



బెల్లంపల్లి, మార్చి 22 , ప్రజా పాలన ప్రతినిధి: కరోనా రెండో విడత ఉధృతంగా విస్తరిస్తూ ఉందని కరోనా బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. గురువారం నాడు బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ, 24వ, వార్డుల్లో పర్యటిస్తూ కరోనా రెండవ విడత ఉద్ధృతంగా విజృంభిస్తుందని అత్యవసరం అయితే తప్ప బయటకు ఎవరు రావద్దని ప్రతి ఒక్కరూ మాస్క్ ధరిస్తూ భౌతిక దూరం పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కరోనా బారిన పడి ఏవైనా ఇబ్బందులు ఉంటే అత్యవసర చికిత్స కోసం తనను సంప్రదించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం



పరిగి 22ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం, దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రాములో తెరాస ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రైవేట్ ఉపాధ్యాయుల కుఉచితం బియ్యం పంపిణీ కార్యక్రమం సర్పంచ్ మల్లేశం, ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ బుగ్గయ్య బియ్యం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న అయినా పూర్ రేషన్ డీలర్ అనిత ఆధ్వర్యంలోఉపాధ్యాయులకు 25 కిలోల సన్నబియ్యం రెండు వేల రూపాయలుపంపిణీ చేయడం జరిగింది, కరోనా కష్టకాలం దుష్ట ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా మన తెరాస ప్రభుత్వం పని చేస్తుందని కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోణ నేపథ్యంలో ప్రైవేటు ఉపాధ్యాయులు పడుతున్న కష్టాలను చూచి మీ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ప్రైవేట్ ఉపాధ్యాయులంతా ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఈడీ గి రవికుమార్. సిద్ధిరాములు. ప్రహ్లాద్. ఎండి జిలాని. గౌస్ పాష. రామచంద్రయ్య. అనంతమ్మ. బీదర్. తదితరులుపాల్గొనడం జరిగింది

## ఉద్యమ నాయకుడు జంగాలు గౌడ్ కు ఘన నివాళి

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, వలిగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారగొని జంగాలు గౌడ్ కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం వేకువజామున మృతి చెందడంతో టిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జంగాలు మృతదేహంపై పులమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు డేగల పాండు, నాయకులు ఐటిపాముల సత్యనారాయణ, కాసుల కృష్ణ, వరికుప్పల మల్లేశం, దనుంజయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరి వంగడాల పై క్షేత్రస్థాయి ప్రదర్శన

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామంలో ప్రభాత్ అగ్రి బయోటెక్ వారి కొత్త వంగడము ఆర్ఎస్100 అనే వరిపై రైతులతో క్షేత్రస్థాయిలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎస్వో రాజు, ఎండివో సుక్క కిషన్ మరియు గ్రామ సర్పంచ్ ఉలిపే మల్లేష్, ఎంపిటిసి మోటె నర్సింహ, వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్వో రాజు మాట్లాడుతూ ఈ కొత్తరకం వంగడాల ద్వారా అధిక దిగుబడి సాదించుకోవచ్చని రైతులకు వివరించారు.




# కాలుష్య రహిత వాతావరణానికి కృషి చేయాలి

**– డా. బియస్ వి రాజు, డైరెక్టర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్**




శేరిలింగంపల్లి,, ప్రజాపాలన ప్రతినిధి : 22 ఏప్రియల్ ను ప్రపంచ భూ దినోత్సవం (ఎర్త్ డే) గా నిర్వహిస్తున్న సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట వారు సంస్థ ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. మార్పులకు ముందున్న భూ స్థితిగతులను తిరిగి రప్పించాలనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ ఎర్త్ డే నాడు మొక్కలు నాటడంతో పాటూ వాతావరణ కాలుష్యాన్ని నివారించే చర్యలను చేపట్టాలని ఐక్య రాజ్య సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డా. బియస్ వి రాజు, డైరెక్టర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట తెలియజేశారు. ఇప్పటికే భూమి పై ఏర్పడుతున్న మార్పుల కారణంగా ఏర్పడుతున్న వినాశనాన్ని చవి చూశామని ఇకపైనైనా ప్రజలు భాధ్యతతో వ్యవహరించి కాలుష్య రహిత వాతావరణానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా పొంచుకొస్తున్న ప్రమాదాన్ని కని పెట్టి మనం వినియోగిస్తున్న కాలుష్యకారకాలను నియంత్రించడమే కాకుండా, వాటిని రీసైకిల్ చేసి లేదా వాటిని తిరిగి వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవడం చేయడం ద్వారా భూమిని కాపాడుకోవచ్చని కార్యక్రమంలో పాల్గొన్న డా. సతీష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట అన్నారు. భూమి కాలుష్యరహితం కానంత వరకూ విశ్రమించకూడదనే నినాదంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డా. సతీష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట వారితో పాటూ డా. బియస్ వి రాజు, డైరెక్టర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట, హైదరాబాదు %--% వైద్యులు డా. నిథిన్, డా. రమ్య, డా. సింధు, డా. యన్ రాజశేఖరం, డా. సంధ్య, డా. రిషికేష్, డా నవీన్ రెడ్డి, డైరక్టర్ డా. బివిఎస్వీ రాజు, ఫాతిమా, సుధీర్, ఏవి రావులతో పాటు మార్కెంటింగ్ విభాగానికి చెందిన శ్రీ ఏవి రావు, శ్రీ సుధీర్ లు పాల్గొన్నారు.

## 19వ డివిజన్ లో మంచి నీటి పైప్ లైన్ ప్రారంభం





బాలపూర్, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి కాలనీ వాసులందరూ వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేషన్ మేయర్ అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 19 వ డివిజన్ కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారి ఆధ్వర్యంలో లోకాయుక్త కాలనీలో జరుగుతున్న మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై. నిర్మాణం చేపట్టిన పనులను ప్రారంభించారు. అనంతరం కాలనిలలో పర్యటించి కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరోనా వ్యాపిస్తున్నందన ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్ రామోజు అమిత శ్రీశైలం చారి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపిపి



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి : డి ఆర్ డి ఏ, సెర్ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లు మండల పరిధిలోని సంగెం, గోకారం, జాలుకాల్వ, నేమిలికాల్వ, బూర్లగడ్డ, నాగారం, లోతుకుంట, నర్సాయి గూడెం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎంపిపి నూతి రమేష్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి అమ్ముకోవాలని, ధాన్యంలో తేమ శాతం తక్కువగా ఉండేలా రైతు చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాలనర్సింహా సర్పంచులు కీసర రాంరెడ్డి, తుర్కపల్లి మాధవి సురేందర్, మద్దెల సందీప్ గౌడ్, వంగాల భిక్షపతి గౌడ్, గూడూరు శివశాంత్ రెడ్డి, తీగల కిష్టయ్య, రాచకొండ బచ్చయ్య, తుమ్మల దామోదర్ ఎంపిటిసిలు బెల్దె సునీత నాగేశ్వర్, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, పసల జ్యోతి విజయానంద్ పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి వైస్ చైర్మన్ వెల్లంకి స్వామి మదర్ డెయిరి డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి మాజీ ఎంపిపి తుమ్మల నర్సయ్య, అరూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ వాకిటి అనంత రెడ్డి, ఎపియం జానీ, నాయకులు పెద్దగోని మల్లేశం, జినుకల దానయ్య, తుమ్మల సంతోష్, పోలేపాక చెమ్మయ్య, క్యాదారి శ్రీను, సిసి మహేష్, వివికెలు తదితరులు పాల్గొన్నారు.

## రెండో డోస్ టీకా తీసుకున్న నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి





బాలపూర్, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: వాక్సిన్ తోనే మహమ్మారి కరోనా అంతం, రెండో డోస్ తీసుకున్న అందెల శ్రీరాములు దంపతులు, కుటుంబ సమేతంగా వ్యాక్సిన్ తీసుకున్న బీజేపీ నేత మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జి అందేల కోవిడ్ - 19 మహమ్మారి అంతానికి ప్రధాని నరేంద్రమోడీ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్. గురువారం నాడు రెండో డోస్ కోవిషీల్డ్ వ్యాక్సిన్ తీసుకున్నారు. ప్రముఖ కాకతీయ ఆసుపత్రి వైద్యులు హరి ప్రకాష్ ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా టీకా తీసుకున్నారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ... వ్యాక్సినేషన్ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ందున్న ప్రతీ ఒక్కరూ తీసుకోవాలన్నారు. కరోనా వైరస్ పై పోరాడేది ఒక్క వ్యాక్సిన్ అన్నారు. కోవిడ్ బారిన పడకుండా ప్రతీ ఒక్కరూ భౌతిక దూరం పాటిస్తూ మాస్కులు తప్పకుండా ధరించాలని కోరారు. శానిటైజర్లు వాడి శుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు శ్రీరాములు యాదవ్. వైరస్ ఉద్ధృతి ఎక్కువగా ఉన్నందున వల్ల అవసరమైతేనే బయటకు రావాలని అందెల శ్రీరాములు యాదవ్ ఆన్నారు.

# మస్జీద్ కు ఏసీ వితరణ




మధిర ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:మధిర స్విమ్మర్స్ అషోషియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి గారి ఆధ్వర్యంలో పట్టణంలోని రాయపట్నం రోడ్డులో గల జామియా మస్జీద్ (మర్కజ్ ) కు వేసవి ఎండల దృష్ట్యా లాయిడ్ కంపెనీ ఎయిర్ కండిషనర్ ను షేక్ ఇంతియాజ్ అలీ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు మధిర స్విమ్మర్ షేక్ ఇక్బాల్ పాషా (కలర్స్) వారు మస్జీద్ కమిటీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ ఖాసిం గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ అషోషియేషన్ ఉపాధ్యక్షులు చల్లా సత్యనారాయణ, స్విమ్మర్ లు చెరుకూరి కృష్ణారావు, వేముల ఆంజనేయులు, జానకి రామ్ రెడ్డి , భూక్యా హనుమ, ఆవుల సంతోష్ కుమార్, ఆదాము, మస్జీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ మొహిద్దీన్ , షేక్ కరీమ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణలో ప్లాన్ చేసుకోవాలి

**ఎస్బిమ్ రాష్ట్ర డైరెక్టర్...సురేష్ బాబు..**



పరిగి 22 ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం, ప్రతి ఇంటినుంచి తడి పొడి చెత్త సేకరణకు అన్ని స్థాయిల సిబ్బందితో ప్రణాళిక తయారు చేసుకోవాలని రాష్ట్ర స్వచ్ఛభారత మిషన్ డైరెక్టర్ సురేష్ బాబు సర్పంచ్ కె రాజిరెడ్డి కి సూచించారు. గురువారం అయన దోమ గ్రామపంచాయతీ లోని కంపోస్ట్ షెడ్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించి దోమ గ్రామపంచాయతీ పైలెట్ ప్రాజెక్ట్ గా ఏర్పాటు అయినందున గ్రామంలో సేకరిస్తున్న తడి పొడి చెత్త విధానం ఎంత మేర సక్సెస్ అవుతుందని సర్పంచ్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతం కావడం నిరక్షరాష్యత అవగాహన లోపం తో ఇంకా 200 ఇళ్ల నుంచి తడి పొడి చెత్త వేరు చేయడం లేదని సర్పంచ్ రాజిరెడ్డి తెలుపగ అందుకు ఆయన ఏ ఇంటి నుంచి చెత్త వేరు చేసి ఇవ్వడం లేదో గుర్తించినందున ప్రతి 25 ఇళ్లకు ఒక ఉద్యోగిని సూపర్ వైజరు గా నియమించుకోవాలని డైరెక్టర్ సూచించారు. ప్రతి ఇంటినుంచి చెత్త వేరు చేసి ఇచ్చే వరకు పంచాయతీ సిబ్బందికి అంగనవాడి. మహిళా సంఘాల సిబ్బంది. వ్యవసాయ శాఖ ఏ ఈవోలు సహకరించాలని అన్నారు. కొన్ని శాఖల సిబ్బందిని ప్రతి రోజు వారికీ కేటాయించిన ఇళ్లకు తిరిగి అవగాహన కల్పిస్తారని చెప్పారు.

## 27వ డివిజన్ లో రోడ్డు పనులు ప్రారంభం



బాలపూర్, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: దశలవారీగా అభివృద్ధి పనులు జరుగుతాయని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 27 వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం నుండి వెంకటేశ్వరా కాలనీ వరకు నూతనంగా వేస్తున్నటువంటి సిమెంట్ కాంక్రీట్ రోడ్డుని కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి డివిజన్లో వివిధ కాలనీలో దశల వారీగా అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు., కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.... కాలనీవాసులు అందరికీ కరోనా దరిదాపుల్లోకి రావొద్దని ఆలోచించే ప్రతి ఒక్కరు మాస్కులు పెట్టుకోవాలి, భౌతిక దూరం పాటించి శానిటేజ్న్ వాడుతూ జాగ్రత్తలు పాటించగలరు అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు సిబ్బంది , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ హెల్పింగ్ హాండ్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం



గొల్లపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీరాముల మహేష్-అశ్విత దంపతుల కుమారుడు నాలుగు నెలల బాబుకి గుండెకు ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సహాయం అవసరమైన విషయాన్ని సామాజిక సేవకులు చౌటపెల్లి తిరుపతి ద్వారా విషయాన్ని తెలుసుకున్న హెూప్ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్చంద సంస్థ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఫ్రెండ్స్ హెూప్ హెల్పింగ్ హాండ్స్ జగిత్యాల శాఖకు చెందిన సభ్యులు పాల్తేపు భూమేశ్వర్ పవన్ హరికృష్ణ ద్వారా రూ.20500 రూపాయలు, మరియు గొల్లపెల్లి గ్రామానికి చెందిన నల్ల తిరుపతి రెడ్డి రూ. 2000 చిన్నబాబు గుండె అపరేషన్ నిమిత్తం ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేయడం జరిగింది. పలువురు ప్రముఖులు వీరి సేవ ధాతృత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెూప్ సంస్థ సభ్యులతో పాటు సామాజిక సేవకుడు చౌటపెల్లి తిరుపతి మరియు ఎల్లంకి వేణుగోపాల్ చౌటపెల్లి రఘు అంకం భూమయ్య, ఎనగందుల సాయి తదితరులు. పాల్గొన్నారు.

# ఆ దేవ దేవుని కృప ఎల్లవేళలా ఉండాలి:మేయర్





బాలపూర్,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ రామ నవమి పర్వదిన సందర్భంగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవలో పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన సీతా రాముల వారి కల్యాణంలో కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొని, శ్రీరామ నవమి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు, మేయర్ మాట్లాడుతూ... గత సంవత్సరం నుండి ప్రజలను కరోనా మహమ్మారి వైరస్ చిక్కుల్లో చిక్కుకొని చింతిస్తున్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటూ, ఆ దేవదేవుని యావత్ తెలంగాణ ప్రజలందరూ ముఖ్యంగా కార్పొరేషన్ ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటూ, మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటిస్తూ,కరోనా మహమ్మారినీ తరిమికొడదాం. ఈ శ్రీ సీతా రాముల దేవుని కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సామల ప్రవీణ్, ఆంజనేయ చారి, జి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, సి తిరుపతి రెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దోమ లో హైడ్రోక్లోరినేషన్ తో పిచికారి..:సర్పంచ్ రాజిరెడ్డి

పరిగి, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: పరిగి నియోజక వర్గం, దోమ గ్రామపంచాయతీ పరిధిలో కరోనా వైరస్ నిర్మూలనకు సోడియం హైడ్రో క్లోరినేషన్ తో గురువారం పిచుకారి చేయించినట్లు దోమ సర్పంచ్ కె రాజిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెకండ్ వేవ్ కోవిడ్ వ్యాప్తి వాళ్ళ ఇటీవల దోమ లో పలువురికి పాజిటివ్ రావడం మండల కేంద్రం కావడం వళ్ళ పలు గ్రామాల ప్రజలు నిత్యం దోమ కు వస్తుండటం వాళ్ళ ప్రధాన రహదారులు. అంతర్గత రోడ్ల కి ఇరువైపులా శానిటైజేషన్ చేశామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు పంచాయతీ పలు చెర్యలు తీస్కుంటుందన్నారు. మురుగు కాలు వలపై బ్లీచింగ్ పౌడర్ చల్లించమని. పారిశుధ్య పరంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటుంన్నామని సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. ముక్యంగా ప్రజల వ్యక్తిగత శుభ్రత. మాస్కులు ధరించడం. సామజిక దూరం పాటిచటం వంటివి బాధ్యత తీసుకోవాలని చెప్పారు.



## కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ నాయకులు

మధిర, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిది :మధిర టిఆర్ఎస్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి బయల్దేరిన టిఆర్ఎస్ నాయకులు పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు పట్టణ బాధ్యులు కనుమూరు వెంకటేశ్వరరావు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.వి అప్పారావు రెండవ వార్డ్ కౌన్సిలర్ ఇక్బాల్ టిఆర్ఎస్ నాయకులు ముత్త వరపు ప్యారీ గద్దల నాని శివాలయం ధర్మ కర్త బత్తుల శ్రీనివాసరావు రామాలయం ధర్మకర్త ఆవుల రామకృష్ణ వినాయకుడి గుడి ధర్మకర్త కృష్ణ నాయక్ కొంచెం కృష్ణ తదితరులు తరలి వెళ్ళినారు.

## రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



పరిగి, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిది పరిగి నియోజక వర్గం దోమ మండల పరిధిలోని దొంగ ఎంకేపల్లి గ్రామ పరిధిలో స్థానిక సర్పంచ్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలోయువకులు, గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు టీ.రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో వికారాబాద్ జిల్లాను జోగులాంబ జోన్లో కలుపుటకు నిర్ణయించినప్పుడు అప్పటి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దూరదృష్టితో జిల్లాకు భవిష్యత్తులో ఉద్యోగాల్లో, ఉద్యోగ పదోన్నతుల్లో కానీ అన్యాయాలకు గురి కాకుండా ఉండాలంటే జిల్లాను చార్మినార్ జోన్లో చేర్చాలని ఉద్యమము చేపటడడం వల్ల వికారాబాద్ జిల్లా నలుమూలల వ్యాపించింది. టి ఆర్ ఆర్ పరిగి బస్ స్టాండ్ ముందు నిరాహారదీక్ష, చేపట్టడంతో వికారాబాద్ జిల్లా బంద్ పిలుపు మేరకు మేధావులతో చర్చించి చైతన్య పరుచుట, మరియు జిల్లా అధికార పార్టీ ఎమ్మెల్యేలను సైతం ఒక తాటి పైకి తెచ్చి ప్రభుత్వాన్ని విన్నవించడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం ద్వారా కేసీఆర్ వికారాబాద్ జిల్లాను చార్మినార్ జోన్లో చేర్చుతున్నటు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.మొన్న వచ్చిన కేంద్ర ప్రభుత్వ గెజిట్ రామ్మోహన్ రెడ్డి కృషి వల్లనే సాధ్యమైంది అని గ్రామస్తులు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రాజేందర్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ నాయకులు పులెందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,సైదులు,మహేందర్ రెడ్డి,గోవి,వెంకన్న,మల్లేష్ మధు,ఆంజనేయులు , నరేష్ సాయిబాబా,చెన్నయ్య ,శివనంద్, సంజీవ్ కుమార్ వెంకటేష్,చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులకు హైకేర్ ఆసుపత్రి ఔధార్యం

మధిర, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిది : ఏడు వేల రూపాయలు విలువచేసే సోలార్ కిట్ ఉచితంగా పంపిణీఈరోజు దేశనేనిపాలెం గ్రామంలో లాంఛనంగా ప్రారంభించిన హైకేర్ హాస్పిటల్ డైరెక్టర్ జంగా ప్రవీణ్ రెడ్డి మధిర హైకేర్ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు ఉచితంగా సోలార్ కిట్ను ఈరోజు అందజేశారు. సోలార్ కిట్లో లైట్, ఫ్యాను, చార్జర్ ఉంటుంది. చిరు వ్యాపారులకు వ్యాపారం చేసుకునేందుకు ఈ కిట్టుఎంతోదోహదపడుతుంది. ఈ కిట్లు చిరు వ్యాపారులకు ఉచితంగా అందజేస్తున్నట్లు డాక్టర్లు మురళి కృష్ణ రెడ్డి, జంగా నవీన్ రెడ్డి తెలిపారు.

## నిరంతరం కొనసాగే కార్యక్రమం మీతో నేను

**– వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా పాలన : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చూపరాదని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీతో నేను కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. లిమీతో నేనులి కార్యక్రమంలో గుర్తించిన త్రాగునీరు, కరెంట్, పాడుబడిన ఇండ్లు కూల్చివేత, డ్రైనేజీ వంటి సమస్యలపై అధికారులతో చర్చించారు. అధికారులు తమ పరిధిలో ఉన్న చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే స్పందించాలన్నారు. మీతో నేను కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని గుర్తుచేశారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ లు లక్ష్మి నారాయణ, సురేష్ బాబు, బాలయ్య, శైలజ రెడ్డి, ఎంపిఓ లు నాగరాజు, షఫీ, డేనియల్, యాదగిరి, సోమలింగం, పంచాయతీ సెక్రటరీ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రవేటు ఉపాధ్యాయులకు ఉచితంగా 25 కిలోల బియ్యం పంపిణీ

మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్



పరిగి ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలో 6 వ వార్డు సుల్తాన్ నగర్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచితం బియ్యం పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 25 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం,జరిగిదన్నారు. కరోనా దుష్ట ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా మన తెరాస ప్రభుత్వం పని చేస్తుందని కొనియాడారు. అనంతరం కౌన్సిలర్ నాగేశ్వర్ తో కలిసి అండర్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మట్టిని వేయించి, డోజర్ ద్వారా సరి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



మధిర, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిదిమార్కెట్ కార్యాలయ ఆవరణంలో ఈరోజు మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తరు నాగేశ్వరరావు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మార్కెట్ కు ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. మార్కెట్ పరిధి లోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు, రావూరి శీను వినయ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా లాయర్ సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు



మధిర, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిదిసీనియర్ న్యాయవాది మధిర బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దేవరపల్లి సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు ఈరోజు మధిరలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును లాయర్ సుబ్రహ్మణ్యం కట్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. నా పుట్టినరోజు వేడుకలు వచ్చి శుభాకాంక్షలు తెలిపిన వారికి నా అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కోనా శ్రీధర్, దోసపాటి విజయ్, భాస్కర్, జింకల రమేష్ పాల్గొన్నారు.


ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**


| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


## పట్టణ ప్రజలకు నీటి కొరత రానివ్వం

**ప్రతి కాలనీకి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా**

**పైపు లైన్ లీకేజీ మరమ్మతులు త్వరలో పూర్తి**

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా పాలన : పట్టణ ప్రజలకు నీటి కొరత రానివ్వకుండా అహర్నిశలు కృషి చేస్తున్నామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి వార్డుకు ట్యాంకర్ల సహాయంతో నీటిని సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. గత మూడు రోజుల క్రితం రైల్వే స్టేషన్ దగ్గర లిమిషన్ భగీరథ పైప్ లైన్లి పగలడంతో నీటి సరఫరా సమస్య ఏర్పడిన విషయాన్ని పట్టణ ప్రజలకు తెలియజేయడం జరిగిందని గుర్తు చేశారు. పైపులైన్ మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి నీటిని విడుదల చేశామని వివరించారు. నీటి సరఫరా అత్యధిక పీడనం కారణంగా మరమ్మతులు చేసిన చోట మళ్ళీ పగలిందని చెప్పారు. గురువారం సాయంత్రం లోపు మరమ్మతు పనులు పూర్తి చేసి నీటి సరఫరా చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ వార్డులో కానీ ఏ ప్రాంతంలో కానీ నీటికి ఇబ్బంది వస్తే వెంటనే మీ వార్డుకు సంబంధించిన కౌన్సిలర్ దృష్టికి లేదా మున్సిపల్ హెల్ఫ్ లైన్ నంబర్ : 832 846 8783 కు సంప్రదించాలని కోరారు.

## గ్రామంలో కరోనా రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి



మధిర, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిదిమధిర మండలంరాయపట్నం గ్రామంలో గ్రామాల్లో కరోన రోజురోజుకు ఎక్కువగా ఉండటం వల్ల రాయపట్నం గ్రామంలో కరోన రాకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలి అనిగ్రామ సర్పంచ్ గారు గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ముందస్తు ఊరు మొత్తం ట్రాక్టర్ తో శానిటైజర్ చేపిస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంద్రు సుశీలగారు కార్యదర్శి స్వాతి గారు ఉపసర్పంచ్ పుల్లారావు గారు వార్డ్ నెంబర్లు సురేష్ గారు రవి గారు గ్రామ పేద్దలు కొండయ్య గారు వెంకటయ్య గారు భద్రయ్య గారు పాపయ్య గారు రాజశేఖర్ గారు యుగంధర్ గారు పిచ్చయ్య గారు శంకర్రావు గారు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బెల్లంపల్లిలో అక్రమ కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది



బెల్లంపల్లి మార్చి 22 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వ భూముల్లో ఆక్రమించుకొని అక్రమకట్టడాల నిర్మించుకోవడం కబ్జాదారులకు పరిపాటి అయితే వాటిని కూల్చివేయడం రెవెన్యూ అధికారులకు అలవాటుగా మారింది. బెల్లంపల్లి పట్టణంలోని షంషేర్ నగర్ లో గత 30 సంవత్సరాలుగా వున్న పోచమ్మ తల్లి దేవాలయం స్థలాన్ని స్థానిక అధికార పార్టీ నాయకులు కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని బస్తీ ప్రజలు చేసిన ఫిర్యాదు మేరకు గురువారం నాడు స్థానిక ఎమ్మార్వో కుమారస్వామి ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది వెళ్లి కూల్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా చెప్పగానే స్పందించి అక్రమ కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ సిబ్బందికి శంషేర్ నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్ట్ కు ఆర్థిక సహాయం అందించిన ఎన్ఆర్ఐ



మంచిర్యల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్22, ప్రజాపాలన :కరోనాతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొండ్ర శ్రీనివాస్ కు అమెరికాలో నివాసం ఉంటున్న తాళ్లపల్లి కిషన్ రావు చేయూత అందించారు. శ్రీనివాస్ కు చికిత్స అందించేందుకు కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. ఆయన కు మెరుగైన వైద్యం కోసం రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. కరోనా నుంచి కొలుకునేందుకు అవసరమైతే మరింత సహాయం అందిస్తానని ఆయనభరోసా ఇచ్చారు. ఎన్ఆర్ఐ స్పందించిన తీరుపై పలువురు స్థానికులు ప్రశంసించారు.


## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మంచిర్యల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లా కేంద్రంలో జోనల్ వ్యవస్థ ఆమోదం పొందిన సందర్భంగా పట్టణంలో ఐబి గెస్ట్ హౌస్ వద్ద టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలోగురువారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు దగ్గుల మధు కుమార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా తెలంగాణా యువత చిరకాల కోరిక స్థానికులకు ఉద్యోగాలు దక్కాలని ఎన్నో పోరాటాలు చేయడం జరిగింది. 1969 ఉద్యమం ఉద్యోగాలకోసం, అదేవిధంగా 2001 నుండి మన ఉద్యమ నేత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణా ఉద్యమం జరిగి తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్థానికులకే ఉద్యోగాలు దక్కాలని ఉద్దేశంతో 7 జోన్లుగా విభజించారని, అదేవిధంగా రెండు మల్టీ జోన్లుగా విభజించి దీనిద్వారా 95 శాతం స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రంలోని యువతకు స్థానిక ఉద్యోగాల కల్పన జరిగేలా కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి తెలంగాణ విద్యార్థులు, యువత పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం... ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి పట్టణ ఉపాధ్యక్షుడు చిప్పకుర్తి జగన్ టిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు మహమ్మద్ సాజిద్ చోటు కంపెల్లీ అరుణ్ నక్క తిరుపతి సంజయ్ అంజత్ ఖాన్ శివ నాని శ్రీనాథ్ చిట్టి బాబు రఘు మహేశ్ మహేందర్ తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

## ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్స్ శానిటైజర్ ను ఏర్పాటుచేసిన బెల్లంపల్లి సింగరేణి లైన్స్ క్లబ్

బెల్లంపల్లి ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:పోలీస్ సిబ్బంది కి , ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చే ఫిర్యాదుదారులకోసం బయట నుండి స్టేషన్ లోకి రాగానే శానిటైజ్ చేసుకోవడాని కోసం ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్ శానిటైజర్ యంత్రాన్నిబెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసినట్లు బెల్లంపల్లి సింగరేణి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పెద్ది రాజేందర్ తెలిపారు.ప్రజల ఉపయోగార్థం బెల్లంపల్లి లైన్స్ క్లబ్ సింగరేణి వారి ఆధ్వర్యంలో ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్స్ శానిటైజర్ యంత్రాన్ని వన్ టౌన్ ఎస్ ఎచ్ ఓ ముష్కే రాజుతో ప్రారంభింపజేశామని చేతులు మిషన్ కింద పెట్టగానే ఆటోమేటిక్ గా శానిటైజర్ వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు పెద్ది రాజేందర్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.




# చేతులు కాలాక... ఆకులు పట్టుకున్న..

తిరువనంతపురం, ఏప్రిల్ 22, :అనుభవమైతేగానీ తత్వం బోధపడదన్నది పాత తెలుగు సామెత. సీపీఎం కేరళ శాఖకు ఈ సామెత ఇప్పుడు చక్కగా వర్తిస్తుంది. రాష్ట్రంలోని ప్రముఖ హిందూ దేవాలయమైన శబరిమల విషయంలో గతంలో చేతులు కాల్చుకున్న ప్రస్తుత పినరయి విజయన్ ప్రభుత్వం ఇప్పుడు ఆకులు పట్టుకునే పనిలో నిమగ్నమైంది. సిద్ధాంతాలు, విధానాలను పట్టుకుని ఎన్నికల వేళ వేలాడితే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని కాస్త ఆలస్యంగా అయినా అర్థం చేసుకుని ఆ మేరకు అడుగులు వేసింది సీపీఎం సర్కార్. శబరిమల విషయంలో గతంలో భక్తుల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు స్వయంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు సన్నిహితుడైన కె.సురేంద్రన్ క్షమాపణలు చెప్పడం ద్వారా హిందూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నించారు. క్షమాపణ అక్కర్లేదని స్వయంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతా?రం ఏచూరి స్పష్టం చేసినా సురేంద్రన్ తన ప్రకటనకు కట్టుబడి ఉండటం విశేషం. ఈ పరిస్థితి కారణం తెలియాలంటే ఒక్కసారి 2018, 2019ల్లోకి ఒక్కసారి వెళ్లాలి. ఒక వయసుగల మహిళల కు సంబంధించి శబరిమల ఆలయ ప్రవేశం విషయంలో హిందూమత సంప్రదాయం ప్రకారం కొన్ని ఆంక్షలు ఉన్నాయి. ఇవి చెల్లవంటూ 2018లో సుప్రీంకోర్టు తీర్పిచ్చింది. ఎవరైనా వెళ్లవచ్చంటూ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. సహజంగానే ఆస్తికత్వాన్ని నిరసించే సీపీఎం సర్కార్ ఈ తీర్పును అందివచ్చిన అవకాశంగా భావించింది. తీర్పు అమలు పేరుతో కొంతమంది మహిళల ఆలయ ప్రవేశానికి సహకరించింది. వారికి పోలీసు రక్షణ కూడా కల్పించింది. సహజంగానే సంప్రదాయవాదులు దీనిని తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్ద సంఖ్యలో అరెస్టులు జరిగాయి. తమ మత సంప్రదాయాలను, ఆచారాలను సర్కార్ ఉద్దేశపూర్వకంగానే దెబ్బతీసినట్లు మెజార్టీ హిందువులు భావించారు. దీని ఫలితం 2019 ఎన్నికల్లో కనపడింది. మొత్తం 20 సీట్లకు గాను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ (యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్) 19 కైవశం చేసుకోగా సీపీఎం ఒక్క స్థానంతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. నాటి చేదు అనుభవం ప్రస్తుత ఎన్నికల్లో ఎక్కడ పునరావతమవుతుందోనని భయపడిన పినరయి విజయన్ ప్రభుత్వం ఒక్కసారిగా తన విధానాన్ని మార్చుకుంది. తమది హిందూత్వ అజెండాగా చెప్పుకునే బీజేపీ, మధ్యేమార్గంగా వ్యవహరించే హస్తం పార్టీ ఎక్కడ లబ్ది పొందుతాయోనన్న భయం ఈ పరిస్థితికి కారణమని చెప్పక తప్పదు. కేరళలో హిందువులు, క్రైస్తవులు, ముస్లిములు ఉన్నప్పటికీ మెజార్టీ ప్రజలు హిందువులే. వీరంతా శబరిమల అయ్యప్ప స్వామిని విశ్వసిస్తారు. ముఖ్యంగా నాయర్ సామాజిక వర్గం వారు ఈ విషయంలో ముందుంటారు. ఒక్క కేరళ హిందువులే కాదు, దేశవ్యాప్తంగా గల హిందువులు అయ్యప్ప మాలలు ధరించి శబరిమల వస్తుంటారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి ఏటా పెద్దసంఖ్యలో భక్తులు వెళుతుంటారు. ప్రజల మనోభావాల ముందు చట్టాలు, కోర్టులు, రాజ్యాంగాలు, నిబంధనలు నిలబడవని గ్రహించిన పినరయి విజయన్ తన విధానాన్ని మార్చుకుని ప్రాప్త కాలజ్ఞతను ప్రదర్శించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా మారనట్లయితే మనుగడ కష్టమన్న వాస్తవాన్ని చివరకు అయిష్టంగానే అయినా గుర్తించింది. ఓటర్ల మనోభావాలను మన్నించనట్లయితే రాజకీయంగా కనుమరుగు కావాల్సి వస్తుందన్న తెలివిడిని వామపక్ష ప్రభుత్వం ప్రదర్శించింది. ఇంతచేసినా రేపటి ఎన్నికల్లో ఓటర్ల వైఖరి ఎలా ఉంటుందనేది ప్రశ్నార్థకమే.

# కరోనా వ్యాక్సిన్ సక్సెస్ ఫుల్ గా పని




ముంబై, ఏప్రిల్ 22 :కోవిడ్ టీకా తీసుకున్న తరువాత కొందరు చనిపోతున్న విషాదకర వార్తలతో అనేక భయాందోళనలు నెలకొన్నాయి. దీంతో వ్యాక్సిన్ తీసుకునేందుకు చాలా మంది వెనకాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఐసిఎంఆర్ సంచలన డేటా విడుదల చేసింది.కోవాక్సిన్ రెండు మోతాదులు తీసుకున్న వారిలో దాదాపు 0.04 శాతం మంది మాత్రమే కోవిడ్ -19 కు పాజిటివ్ సోకినట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం తెలిపింది. అలాగే కోవిషీల్డ్ యొక్క రెండు మోతాదులు తీసుకున్న తర్వాత 0.03 శాతం మందికి పాజిటివ్ అని తేలింది. సంక్రమణ పురోగతిపై ఈ డేటాను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) విడుదల చేసింది. అంటే కరోనా వ్యాక్సిన్ వేసిన తరువాత ప్రజలు వ్యాధి బారిన పడుతున్నప్పటికీ వ్యాధి తీవ్రంకాకుండా నిరోధిస్తుందని ఐసీఎంఆర్ డేటా తేల్చింది.ప్రతి 10 వేల మందిలో సగటున కేవలం నలుగురు, కొవిషీల్డ్ తీసుకున్న వారిలో కేవలం ముగ్గురు మాత్రమే కరోనా బారిన పడినట్లు బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.మొత్తంగా చూస్తే కొవాగ్జిన్ రెండు డోసులు తీసుకున్న మొత్తం 17,37,178 మందిలో కేవలం 695 మంది (0.04 శాతం) మాత్రమే కొవిడ్ బారిన పడ్డారు. ఇక కొవిషీల్డ్ తీసుఉన్న మొత్తం 1,57,32,754 మందిలో కేవలం 5,014 మందికి మాత్రమే కరోనా సోకినట్లు ఈ డేటా తేల్చింది. వ్యాక్సిన్ సామర్థ్యంపై సందేహాలు వ్యక్తం చేస్తున్న వారికి ఈ గణాంకాలే సమాధానం చెబుతున్నాయి.ఓవరాల్‌గా తీవ్రమైన అనారోగ్యం విషయానికి వస్తే ఇండియాలో ఉపయోగిస్తున్న వ్యాక్సిన్‌లు వంద శాతం సమర్థంగా పని చేస్తున్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. సెకండ్ వేవ్ దేశాన్ని చుట్టుముట్టిన ఈ సమయంలో ఇవి ఊరట కలిగించేవే.ఇక కేవలం ఒకే డోసు తీసుకున్న వాళ్లలో కరోనా బారిన పడిన వాళ్ల సంఖ్యను కూడా ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటి వరకు కొవాగ్జిన్ ఒక డోసు తీసుకున్న వాళ్ల సంఖ్య 93,56,436 కాగా.. అందులో 4208 మంది (0.04 శాతం) కరోనా బారిన పడ్డారు. ఇక కొవిషీల్డ్ ఫస్ట్ డోసును 10,03,02,745 మంది తీసుకోగా.. వారిలో 17,145 మంది(0.02 శాతం)కి కరోనా సోకింది.

# మళ్లీ జనాల్లోకి లాలు



పాట్నా, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:లాలూ ప్రసాద్ యాదవ్.. భారత తాజా రాజకీయ చరిత్రలో పరిచయం అవసరం లేని పేరు. వినోదాన్ని పండిస్తూ సీరియస్ రాజకీయాలను తన చుట్టూ తిప్పుకున్న నాయకుడు. గడచిన ముప్పై సంవత్సరాల్లో అనేక కీలక పరిణామాల్లో తనదైన ముద్ర వేసిన లీడర్. ప్రజలతో కనెక్ట్ కావడమెలాగో తెలిసిన క్రౌడ్ పుల్లర్. ఆంగ్ల, హిందీ భాషల్లో అనర్గళమైన ప్రతిభ ఉన్నప్పటికీ భోజ్ పురి యాసలో జనసమూహంలోనూ, జాతీయ రాజకీయాల్లోనూ చక్రం తిప్పిన బిహారీ వాలా లాలూ ప్రసాద్ యాదవ్. ఒక నాయకుడు ఎలా ఎదగవచ్చో, ఎక్కడ దెబ్బతింటాడో, ఏం చేయవచ్చునో, ఏం చేయకూడదో చూసి నేర్చుకోవడానికి ఒక ప్రతీకగా కనిపిస్తారు లాలూ ప్రసాద్ యాదవ్. మూడున్నర సంవత్సరాలుగా జైలులో ఉన్న లాలూ బెయిల్ పై విడుదలై మళ్లీ జనసమూహంలోకి వచ్చేందుకు మార్గం సుగమమైంది. సామ్యవాద భావజాలంతొ మొదలైన లాలూ రాజకీయ ప్రస్థానం, అవినీతి మరకలతో జైలు గోడల మధ్య బందీ కావడానికి దారి తీసిన వైనం నేటి నాయకులకు ఒక గుణపాఠమే. జబ్ తక్ సమోసా మే ఆలూ తబ్ తక్ బీహార్ మే లాలూ ' అంటూ తన రాజకీయ కరిష్మాను స్వాతిశయంగా ప్రకటించుకున్న నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్. ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ పోకడలను ఎదిరించి నిలిచిన యువతరం నేతలలో ఆయన ఒక ప్రముఖుడు. లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ అనుచరునిగా , విద్యార్థి నేతగా రాజకీయ జీవితం ప్రారంభించిన లాలూ ప్రసాద్ 29 ఏళ్లకే లోక్ సభలో అడుగుపెట్టారు. విశాల బిహార్ కు ముఖ్యమంత్రిగాను పనిచేశారు. సామ్యవాద సమాజం, రామ్ మనోహర్ లోహియా వంటి వారి ఆశయాలతో తొలి అడుగులు పడ్డాయి. మాస్ లీడర్ గానే కాకుండా మంచి పరిపాలకునిగాను పేరుంది. నష్టాలలో ఉన్న రైల్వే శాఖను లాభాల బాట పట్టించారు. అతని పరిపాలన విధానం బిజినెస్ స్కూళ్లకే పాఠంగా మారింది. ప్రభుత్వ రంగ సంస్థలు అందులోనూ ప్రజా రవాణా వంటివి లాభాలలోకి రావడం మామూలు విషయం కాదు. నితీశ్ కుమార్, మమతా బెనర్జీ వంటి వారికి సాధ్యం కానిది కేంద్రమంత్రిగా తాను చేసి చూపించారు. అందులోనూ ప్రజాకర్షణీయమైన విధానంలో తన క్రెడిట్ తాను తెచ్చుకుంటూనే లాభాలు సాధించడం విశేషం. పేదలు ఏసీ ప్రయాణాలు చేయాలంటూ గరీబ్ రథ్ రైళ్లు ప్రవేశ పెట్టారు. మట్టి గ్లాసులలో టీ ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం విధించారు. ఇలా మాస్ అండ్ క్లాస్ కలగలిపి తన దైన రాజకీయ చమక్కులు చేయడం ఆయనకే చెల్లింది. ఒకానొక దశలో ఇండియాలోనే మోస్టు పాపులర్ పొలిటిషియన్ గా లాలూ ప్రసాద్ యాదవ్ గుర్తింపు తెచ్చుకున్నారు. భారతదేశంలో కులపరమైన సమీకరణలు స్వాతంత్ర్యం పూర్వ కాలం నుంచి ఉన్నాయి. వీటిని నాయకులు తెలివిగా వాడుకుంటూ వస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా ఓట్లను తెచ్చుకునేందుకు రకరకాల విన్యాసాలు చేస్తుండేవారు. కానీ ప్రత్యక్షంగా కులం పేరు చెప్పకుండా ఇతర వర్గాలకు దూరం కాకుండా ఎత్తుగడలు వేసేవారు. కానీ లాలూ ప్రసాద్ యాదవ్ ఈ ముసుగు తీసేశారు. తాను యాదవ సామాజిక వర్గం నుంచి నాయకుడినని బహిరంగంగా చాటి చెప్పడం భారత రాజకీయాలలోనే సంచలనం. ముస్లిం, యాదవ్ కాంబినేషన్ తో ఒక దుర్భేద్యమైన రాజకీయ దుర్గాన్ని నిర్మించుకున్నారు. ఆ తర్వాత ఇతర రాష్ట్రాల్లోనూ రాజకీయ నేతలు కులపరంగా మొహమాటాలు విడిచిపెట్టి కుంపట్లు పెట్టడానికి లాలూ ప్రసాద్ యాదవ్ ఒక దిక్సూచిగా నిలిచారనే చెప్పాలి. అది పాజిటివ్ అంశమా? నెగటివ్ అంశమా? అనేది పక్కన పెడితే ముసుగులు తొలగించి వేశారు. తన పాలనలో అనేక రకాల కుంభకోణాలు వెలుగు చూశాయి. ముఖ్యంగా పశువుల దాణా కుంభకోణం రాజకీయంగా లాలూ జీవితంలో అతిపెద్ద మచ్చగా మిగిలింది. నాయకులు పశువుల గడ్డి కూడా వదలకుండా తింటారనేదానికి ప్రతీకగా మారిపోయింది. దీనిని ఆసరాగా చేసుకుంటూ లాలూ మీద, ఇతర రాజకీయ నాయకుల మీద వచ్చిన సెటైర్లు, కార్టూన్లకు లెక్కే లేదు. అవినీతి మరకలు, కుల సమీకరణలు, రాజకీయ విన్యాసాలు ఏ విధంగా ఉన్నప్పటికీ సైద్ధాంతికంగా లాలూ ప్రసాద్ యాదవ్ ను స్ట్రాంగ్ మేన్ గా నే చెబుతుంటారు. బీజేపీ వ్యతిరేక అజెండాకు ఆయన ఒక సింబల్. మెజార్టీ మత వాదాన్ని నిరోధించడానికి తొలి దశలోనే ప్రయత్నించారు. 1990లలో రామ మందిర నిర్మాణం కోసం సాగిన అద్వానీ రథ యాత్ర రాజకీయంగా దేశవ్యాప్తంగా దుమారం రేపింది. హిందూ వాద శక్తుల్లో ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. బిహార్ ముఖ్యమంత్రిగా అద్వానీ రథ యాత్రను అడ్డుకుని , అంతటి జాతీయ నేతను అరెస్టు చేయించిన ఘనత లాలూ ప్రసాద్ యాదవ్ కే దక్కుతుంది. ప్రజల్లో ఏర్పడే వ్యతిరేకతను కూడా లెక్క చేయకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఆయన రాజకీయ లెక్కలు ఆయనకున్నాయి. యాదవ్, ముస్లిం ఓట్లు సంఘటితమై తనను కాపాడతాయనే విశ్వాసంతోనే ముందడుగు వేశారాయన. ఆయన అంచనా నిజమైంది. మరోవైపు రాష్ట్రంలో బీజేపీ క్రమేపీ బలపడటానికీ ఈ చర్య దోహదం చేసింది. బిహార్ లోనూ, జాతీయంగా నూ బీజేపీకి వ్యతిరేకంగా జట్టు కట్టడంలో లాలూ ప్రసాద్ మొదటి వరసలో నిలుస్తారు. వృద్ధాప్యంలో కేసులను ఎదుర్కొంటూ రాజకీయ చరమాంకానికి చేరారు లాలూ ప్రసాద్ యాదవ్. అయితే అతను వేసిన రాజకీయ మూలాలు మాత్రం బిహార్ లో గట్టిగానే ఉన్నాయి. బిహార్ లో ఇంకా బీజేపీ సొంతంగా అధికారం చేపట్టలేకపోవడానికి లాలూ యాదవ్ ప్రతిఘటనాత్మక వ్యూహాలు ఒక కారణంగానే చెప్పాలి. ఇప్పుడు జైలు నుంచి బెయిల్ పై బయటికి వచ్చినంత మాత్రాన లాలూ ప్రసాద్ యాదవ్ స్వచ్ఛమైన నాయకునిగా కీర్తి ప్రతిష్ఠలేమీ పొందలేరు. ఎంత పెద్ద నాయకుడైనా తప్పులు చేస్తే దండన తప్పదు. ఇందుకు ఇప్పటికే లాలూ గడిపిన జైలు జీవితం నిదర్శన. అలాగని రాజకీయ రంగంలో ఆయన అందించిన సేవలనూ మరిచిపోలేం. ఇందిర నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తీరు, బీజేపీ సైద్ధాంతిక ఆదిపత్యానికి వ్యతిరేకంగా నిలుస్తున్న వైనం మాత్రం కచ్చితంగా లాలూ అంకితభావాన్ని పట్టి చూపుతాయి. ఒకవైపు మాయావతి, ములాయం సింగ్ యాదవ్, శరద్ పవార్ వంటి నాయకులు సైతం బీజేపీకి ప్రత్యక్షంగా, పరోక్షంగా సరెండర్ అయిపోతున్నారు. అయినా లాలూ మాత్రం తనదైన పంథాలో పోరు సాగిస్తూనే ఉన్నారు. అదే ఆయన జీవన వైశిష్ట్యం.



## జోరుతగ్గిన సమంత.. తగ్గించిందా..? తగ్గించేశారా?



'సమంత..' తెలుగు సినిమా ఇండస్ట్రీలో టాప్ స్టార్ గా ఏళ్ల తరబడి వెలుగొందిన హీరోయిన్. నిజం చెప్పాలంటే.. పెళ్లైన తర్వాత కూడా సామ్ స్టార్ డమ్ తగ్గలేదు! అయితే.. ఇటీవల సినిమాలు తగ్గినట్టు కనిపిస్తోంది. ఇప్పుడు ఈ బ్యూటీ చేతిలో ఒకే ఒక సినిమా ఉంది. దీంతో.. ఆమే తగ్గించిందా? లేక తగ్గించేశారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 2010లో 'ఏమాయ చేసావే' చిత్రం ద్వారా తెలుగు ఇండస్ట్రీలో అడుగు పెట్టిన సమంత.. ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత ఈ బ్యూటీ కెరీర్ జెట్ స్పీడ్ లో దూసుకెళ్లింది. అతి తక్కువ సమయంలోనే టాప్ హీరోయిన్ గా మారిపోయిన సామ్.. ఇప్పటి వరకూ అదే ట్రాక్ రికార్డును మెయింటెయిన్ చేస్తూ వచ్చిందనే చెప్పాలి. అయితే.. అగ్రశ్రేణి హీరోయిన్ గా ఉండగానే.. తన మొదటి హీరోనే రియల్ లైఫ్ హీరోగా సెలక్ట్ చేసుకుంది. 2017లో అక్కినేని నాగచైతన్యను పెళ్లి చేసుకుంది సమంత. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించింది. అయితే.. ఇప్పుడు జోరు తగ్గినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు.. ఈ అమ్మడి చేతిలో ఒకే ఒక సినిమా ఉంది. దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'శాకుంతలం' సినిమాలో నటిస్తోంది సమంత. ఈ ప్రేమకావ్యంలో దుష్యంతుడిగా మలయాళ నటుడు దేవ్ మోహన్ నటిస్తున్నారు. ఈ సినిమా తర్వాత సామ్.. ఏ చిత్రంలో నటిస్తోందన్న విషయంలో క్లారిటీ లేదు. పెళ్లైందని తానే సినిమాలు తగ్గించిందా? మేకర్స్ తగ్గించారా? అనేది తెలియట్లేదనే చర్చ సాగుతోంది. మరి దీనిపై సామ్ ఏమంటుందో?

## రెండు బ్లాక్ బస్టర్స్ ఇచ్చినా.. మూడో సినిమాపై క్లారిటీ రావడం లేదే..!




'ఛలో' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వెంకీ కుడుముల.. ఫస్ట్ సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్నాడు. ఈ క్రమంలో రెండేళ్ల తర్వాత 'భీష్మ' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వెంకీ.. బ్లాక్ బస్టర్ హిట్ ని తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టాలెంటెడ్ డైరెక్టర్ తదుపరి సినిమా ఎంటనేది ఆసక్తికరంగా మారింది. అయితే 'భీష్మ' సినిమా వచ్చి ఏడాది దాటినా ఈయన మూడో సినిమా గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. సూపర్ స్టార్ మహేష్ బాబు మరియు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లకు వెంకీ కుడుముల కథలు వినిపించాడని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఇద్దరికీ స్క్రిప్ట్స్ కూడా నచ్చాయని.. ఎవరో ఒకరు డేట్స్ ఇస్తే వెంకీ నెక్స్ట్ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుందని టాక్ వచ్చింది. అయితే మరో మూడేళ్ల వరకు ఈ ఇద్దరు స్టార్ హీరోల డేట్లు దొరికేలా కనిపించడం లేదు. మహేష్ 'సర్కారు వారి పాట' సినిమా తర్వాత రాజమౌళి – త్రివిక్రమ్ శ్రీనివాస్ వంటి దర్శకులతో సినిమాలు చేయాల్సి ఉంది. అలానే చరణ్ 'ఆర్.ఆర్.ఆర్' 'ఆచార్య' సినిమాల తర్వాత శంకర్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు. ఈ క్రమంలో సుకుమార్ తో కూడా ఓ ప్రాజెక్ట్ ఉండే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇందంతా చూసుకుంటే రెండు వరుస హిట్స్ అందుకున్న వెంకీ కి.. ఇప్పట్లో మహేష్ – చరణ్ డేట్లు దొరక్కపోవచ్చు. అందుకే వీరి కోసం వెయిట్ చేయకుండా ఓ మీడియం రేంజ్ హీరోతోనే వెంకీ కుడుముల మూడో సినిమా చేసే అవకాశం ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇంతకీ ఆ హీరో ఎవరనేది తెలియాల్సి ఉంది.

## వివాహబంధంతో ఒక్కటైన జ్వాలాగుత్తా - విష్ణువిశాల్..!




స్టార్ సెలబ్రిటీ కపుల్ తమిళ హీరో విష్ణువిశాల్ –ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాలాగుత్తాను గురువారం హైదరాబాద్లో ఓ ప్రైవేట్ వేడుకలో వివాహం చేసుకున్నాడు. దాదాపు మూడేళ్లుగా డేటింగ్ లో ఉన్నటువంటి ఈ స్టార్స్ ఇద్దరూ నేటితో వారి సోలో లైఫ్ కు ఫుల్ స్టాప్ పెట్టేసారు. మూడేళ్లుగా డేటింగ్ లో ఉన్నప్పటికీ వీరిద్దరూ ఏడాది క్రితమే వారి ప్రేమను సోషల్ మీడియా వేదికగా బయటపెట్టారు. అప్పటినుండి ఇద్దరూ హాయిగా చెట్టాపట్టాలేసుకొని తిరుగుతూ ఎవరి ప్రొఫెషన్ వారు చూసుకుంటూ లైఫ్ ఎంజాయ్ చేశారు. అయితే ఇటీవలే సోషల్ మీడియాలో జ్వాలాగుత్తా – విష్ణు వారి పెళ్లి ఇన్విటేషన్ కార్డును సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మొత్తానికి అనుకున్నట్లుగానే ఏప్రిల్ 22న హీరో విష్ణువిశాల్ – క్రీడాకారిణి జ్వాలా మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. నిజానికి పెళ్లి తేదీ ప్రకటించినప్పటి నుండే వీరిద్దరూ సోషల్ మీడియాలో సందడి చేస్తూ వచ్చారు. రెండు రోజులుగా వారి ప్రైవేట్ ఎంగేజ్మెంట్ మెహెంది హల్దీ లాంటి వేడుకలకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సెలబ్రిటీ కపుల్ మ్యారేజ్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అలాగే ఈ నూతన దంపతులకు సోషల్ మీడియాలో అటు ఫ్రెండ్స్ ఫ్యామిలీస్ నుండి ఇటు ప్రొఫెషన్ ఇండస్ట్రీ నుండి భారీ ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రేమ వివాహం కదా ఇద్దరూ చాలా హ్యాపీగా కనిపిస్తున్నారు. అసలు విషయం ఏంటంటే.. ఇదివరకే వీరిద్దరికీ వేరే వాళ్లతో పెళ్లి అయిపోయింది. వారితో విడాకులు తర్వాత వీరిద్దరూ పరిచయమై అది కాస్తా ప్రేమగా మారి ఈరోజు ఏకంగా పెళ్లి అయిపోయింది. ప్రస్తుతం విష్ణు పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు.

## పులి పిల్లలతో మెగాహీరో స్పెషల్ పిక్!



మెగాహీరో సాయిధరమ్ తేజ్ ప్రస్తుతం హిట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే సోలో బ్రతుకే సో బెటర్ అనే సినిమాతో డీసెంట్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఇప్పుడు క్రియేటివ్ డైరెక్టర్ దేవాకట్టా దర్శకత్వంలో రిపబ్లిక్ అనే సినిమా చేస్తున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే విడుదలకు సిద్ధం అవుతోంది. ఇటీవలే రిలీజ్ చేసిన రిపబ్లిక్ టీజర్ సోషల్ మీడియాలో మంచి బజ్ క్రియేట్ చేసింది. అలాగే ప్రేక్షకులలో కూడా సినిమా పై అంచనాలు పెంచిందని చెప్పవచ్చు. అయితే తేజ్ సోషల్ మీడియాలో చాలా అరుదుగా పోస్టులు పెడుతుంటాడు. ఈరోజు తేజ్ చాలా స్పెషల్ డే అంటున్నాడు. తాజాగా సోషల్ మీడియాలో ఓ ఫోటో పోస్ట్ చేసాడు. కానీ ఆ ఫోటోలో తేజ్ తో పాటు రెండు పులి పిల్లలు కూడా ఉన్నాయి. అవి తేజ్ పెంచుకునేవే. ఈరోజు ఎర్త్ డే సందర్భంగా తన పెట్ కబ్స్ తో సాయితేజ్ ఫోటో పోస్ట్ చేసాడు. ఫోటోలో రెండు పులి పిల్లలు ఆడుకుంటున్నాయి. పక్కనే తేజ్ కెమెరా వైపు చూస్తూ పోజిచ్చాడు. వాటి పేర్లు లయనల్ లేరోయ్ లుగా తేజ్ తెలిపాడు. ప్రస్తుతం తేజ్ తో పాటు ఆ కబ్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉండగా.. రిప బ్లిక్ సినిమాలో ఫస్ట్ టైం తేజ్ కలెక్టర్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాలో ఐశ్వర్య రాజేష్ హీరోయిన్ గా నటిస్తోంది. రమ్యకృష్ణ జగపతిబాబు కీల కపాత్రల్లో నటిస్తున్నారు. జేభగవాన్ పుల్లారావు సినిమాను నిర్మిస్తున్నారు.

## 'బాహుబలి' వెబ్ సిరీస్ అసలేం జరుగుతోంది?




టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలి రెండు పార్ట్ లు కూడా బ్లాక్ బస్టర్ సక్సెస్ ను దక్కించుకున్న విషయం తెల్సిందే. ఆ రెండు సినిమాల్లో కూడా శివగామి పాత్ర ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఆ పాత్రను బేస్ చేసుకుని బాహుబలి ప్రీక్వెల్ ను తెరకెక్కించాలని నెట్ ఫ్లిక్స్ ముందుకు వచ్చింది. వెబ్ సిరీస్ గా ఈ ప్రీ క్వెల్ కు ప్లా చేశారు. టాలీవుడ్ కు చెందిన ముగ్గురు నలుగురు ప్రముఖ దర్శకులు కూడా ఈ వెబ్ సిరీస్ పై వర్క్ చేశారు. రాజమౌళి కూడా ఆ వెబ్ సిరీస్ కోసం తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వంద కోట్లకు పైగా ఈ వెబ్ సిరీస్ కోసం నెట్ ఫ్లిక్స్ వారు ఖర్చు చేస్తున్నట్లుగా ఆ మధ్య వార్తలు వచ్చాయి. షూటింగ్ దాదాపు రెండేళ్ల క్రితమే ప్రారంభం అయ్యింది. కాని ఇప్పటి వరకు ఎలాంటి అప్ డేట్ లేదు. శివగామి యంగ్ ఏజ్ పాత్రతో ఈ వెబ్ సిరీస్ సాగుతుందని చెప్పుకొచ్చారు. శివగామి యంగ్ ఏజ్ పాత్రను మృనాల్ ఠాకూర్ తో చేయించబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. షూటింగ్ సగానికి పైగా పూర్తి అయిన తర్వాత నెట్ ఫ్లిక్స్ వారు అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకు షూటింగ్ జరిపిన మొత్తం రషెష్ ను కూడా పక్కకు పడేసి మళ్లీ ఫ్రెష్ గా మొదలు పెట్టాలని నెట్ ఫ్లిక్స్ నిర్ణయానికి వచ్చిందట. స్క్రిప్ట్ లో మార్పులు చేర్పులు చేయడంతో పాటు ప్రముఖ రచయితను ఈ వెబ్ సిరీస్ కోసం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నట్లుగా చెబుతున్నారు. మళ్లీ రీ షూట్ కు శివగామి పాత్రను చేసేందుకు మృనాల్ ఆసక్తిగా లేదట. ఆమె ఇతర సినిమాలతో బిజీగా ఉండటం వల్ల డేట్లను ఇవ్వలేను అంటూ తేల్చి చెప్పిందట. దాంతో మళ్లీ యంగ్ శివగామి పాత్రకు గాను మరో హీరోయిన్ ను ఎంపిక చేయాల్సి వచ్చిందని అంటున్నారు. ఈ గందరగోళం మధ్య ఈ వెబ్ సిరీస్ ముడి పడేనా.. వెబ్ సిరీస్ ప్రేక్షకుల ముందుకు వచ్చేనా అంటే అనుమానమే అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అడవి శేష్ వదిలిన 'పంచతంత్రం' టైటిల్ లుక్

'పద్మశ్రీ' బ్రహ్మానందం, సముద్రఖని, స్వాతి రెడ్డి, శివాత్మిక రాజశేఖర్, యువ హీరో రాహుల్ విజయ్, 'మత్తు వదలరా' ఫేమ్ నరేష్ అగస్త్య ప్రధాన తారాగణంగా టికెట్ ఫ్యాక్టరీ, ఎస్ ఒరిజినల్స్ సంస్థలు సంయుక్తంగా ఓ సినిమా నిర్మిస్తున్నాయి. హర్ష పులిపాక రచన, దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి అఖిలేష్ వర్ధన్, సృజన్ ఎరబోలు నిర్మాతలు. ఫిబ్రవరిలో పూజా కార్యక్రమాలతో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్రానికి తాజాగా టైటిల్ ప్రకటించారు. ఈ చిత్రానికి 'పంచతంత్రం' అనే టైటిల్ ఖరారు చేశారు. గురువారం ఉదయం హీరో అడివి శేష్ చిత్ర టైటిల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ ఎరబోలు మాట్లాడుతూ.. ''బ్రహ్మానందంగారు, 'కలర్స్' స్వాతి రెడ్డి, శివాత్మిక రాజశేఖర్, సముద్రఖని, రాహుల్ విజయ్, నరేష్ అగస్త్య సినిమాలో నటిస్తున్నారు. సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. 'కలర్ ఫోటో'తో ప్రేక్షకులతో పాటు పరిశ్రమ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు సందీప్ రాజ్ మా చిత్రానికి మాటలు రాయడం సంతోషంగా ఉంది. అలాగే, వరుస విజయాల్లో ఉన్న సంగీత దర్శకుడు ప్రశాంత్ ఆర్. విహారి సంగీతం అందిస్తున్నారు'' అని అన్నారు. ఈ చిత్రంతో రచయితగా, దర్శకుడిగా పరిచయమవుతున్న హర్ష పులిపాక మాట్లాడుతూ "ప్రతి జీవికి అవసరమైన పంచేంద్రియాలు.. చూపు, వినికిడి, రుచి, స్పర్శ, వాసన... ఏవైతే ఉన్నాయో వాటి చుట్టూ అల్లుకున్న కథతో ఈ సినిమా తెరకెక్కిస్తున్నాం. ఐదు భావేద్వేగాల మిళితమైన చక్కటి కథ ఇది. యువతరం ఆలోచనలు, వాళ్ల దృక్పథాలకు అద్దం పట్టేలా కథ, కథనాలు ఉంటాయి" అని అన్నారు.




## బుల్లితెరపై నిరాశపరిచిన ఉస్తాద్ హీరో!




ఈ ఏడాది విడుదలైన టాలీవుడ్ మూవీస్ ఒక్కొక్కటిగా బుల్లితెర పై డిజిటల్ స్క్రీన్ పై ప్రసారం అవుతున్నాయి. ఈ ఏడాది సంక్రాంతికి విడుదలై ఫస్ట్ బ్లాక్ బస్టర్ నమోదు చేసిన క్రాక్ మూవీ భారీ వసూళ్లు రాబట్టిన సంగతి తెలిసిందే. అదేవిధంగా ఫస్ట్ టైం టీవీలో ప్రసారమైన క్రాక్ మూవీ.. అదిరిపోయే రేంజిలో 11.7 టిఆర్పీ రేటింగ్ నమోదు చేసింది. రెండోసారి ప్రసారం అయినప్పుడు కూడా 7.52 రేటింగ్ దక్కించుకుంది. అంతేగాక రవితేజ కెరీర్లోనే బెస్ట్ టిఆర్పీ రేటింగ్ తెచ్చిన సినిమాగా క్రాక్ నిలిచింది. అయితే క్రాక్ తో పాటుగా చాలా సినిమాలు థియేట్రికల్ రిలీజ్ అయ్యాయి. వాటిలో అల్లరి నరేష్ నటించిన బంగారుబుల్లోడు సినిమా కూడా ఉంది. ఈ సినిమా టీవీలో ప్రసారమై 2.42 టిఆర్పీ రేటింగ్ వద్ద నిలిచిపోయింది. అలాగే తేజ సజ్జా డెబ్యూ మూవీ జాంబిరెడ్డి మూవీ మొదటిసారి 9.7 టిఆర్పీ రేటింగ్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ ఏడాది విడుదలై టీవీలో ప్రసారమైన మూవీస్ లిస్టులో హీరో రామ్ నటించిన రెడ్ మూవీ కుడా చేరింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మోస్తరు విజయాన్ని అందుకుంది. మరి ఫస్ట్ టైమ్ టీవీలో ప్రసారమైన ఈ సినిమా 5.02 టిఆర్పి రేటింగ్ నెలకొల్పింది. అంటే రామ్ క్రేజ్ బట్టి చూస్తే 5.02 అనేది తక్కువే అని చెప్పాలి. మరి ఇదివరకు రిలీజైన సినిమాలే ఇప్పటికి ముందువరుసలో ఉన్నాయి. వాటిలో సరిలేరు నీకెవ్వరూ ఫస్ట్ టైం 23.4 రేటింగ్ సెట్ చేసింది. కానీ ఐదోసారి కూడా 6.41 సెట్ దక్కించుకోవడం విశేషం. అలాగే అలవైకుంఠపురంలో 29.4 ప్రతిరోజూ పండగే 15.3 సైరా నరసింహారెడ్డి 11.8 డబ్బింగ్ మూవీ కేజీఎఫ్ 11.9 ఇలా అన్ని ఫస్ట్ టైం రికార్డు బ్రేకింగ్ రేటింగ్స్ సొంతం చేసుకున్నాయి. మరి రామ్ రెడ్ మూవీ ఫస్ట్ టైమే 5.02 రేటింగ్ అంటే అర్థం చేసుకోవచ్చు. మహేష్ సరిలేరు మూవీ ఐదోసారి కూడా 6.41 రేటింగ్ అందుకుంది అంటే రెడ్ మూవీ ఫస్ట్ టైం కూడా అంతలా రాబట్టలేకపోయింది. మొత్తానికి సినిమా అయితే ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ప్రస్తుతం రామ్ లింగుస్వామి దర్శకత్వంలో భారీ కమర్షియల్ మూవీ చేస్తున్నాడు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989